సూరయేనిసా (స్త్రీలు) మదనీ, రుకూ-24, ఆయతే-176

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

1. యాఅయ్యుహన్నా-నుత్తఖూ-రబ్బకుముల్లజీ-ఖలఖకుమ్-మిన్-నఫ్సిన్-వాహిదతిన్-వఖలఖ-మిన్హా-జౌజహా-వబన్స-మిన్-హుమా-రిజాలన్-కసీరన్-వనిసాఅన్-వత్తఖుల్లా-హల్లజీ-తసాఅలూన-బిహీ-వల్-అర్హామ్. ఇన్నల్లాహ-కాన-తలైకుమ్-రఖీబా. 2. వ-ఆతుల్-యతామా-అమ్వా లహుయ్-వలా-తత-బద్దలుల్-ఖబీస-బిత్తయ్యిబి-వలా-తాకులూ-అమ్వాలహుమ్-ఇలా-అమ్-వాలికుమ్-ఇన్నహూ-కాన-హూబన్-కబీరా. 3. వఇన్-ఖిఫ్తుమ్-అల్లా-తుఖ్సితూ-ఫిల్-యతామా-ఫన్కిహూ-మాతాబ-లకుమ్-మినన్-నిసాఇ-మస్నా-వసులాస-వరుబా-త-ఫ ఇన్-ఖిఫ్తుమ్-అల్లా-తత్-దిలూ-ఫవాహిదతన్-ఔ-మా-మలకత్-ఐ-మానుకుమ్-జాలిక-అద్నా-అల్లా-త ఊలూ. 4. వ-ఆతున్-నిసాఅ-సదుఖా-తిహిన్న-నిహ్లతన్-ఫఇన్-తిబ్న-లకుమ్-తన్-షైఇన్-మిన్హు-నఫ్సన్-ఫకులూహు-హనీఅమ్-మరీఆ. 5. వలా-తూతుస్-సుఫహాఅ-అమ్వాల-కుముల్-లతీ-జత-లల్లాహు-లకుమ్ ఖియామన్-వర్-జుఖూహుమ్-ఫీహా-వక్-సూహుమ్-వఖూలూ-లహుమ్-ఖౌలమ్-మత్-రూఫా.



సూరయేనిసా (స్త్రీలు) మదనీ 176 వాక్యములు

ఇది ఒక గొప్ప సూరా. ఇందు స్త్రీలను గూర్చిన ధర్మములు పెక్కుగలవు ఇందుచే దీనికి సూరయేనిసా (స్త్రీల సూరా) అని పేరు గలిగెను.

అమిత దయగల వాఁడును ప్రేమించు వాఁడునగు అల్లాహ్ పేరున

1. ఓ జనులారా! మిమ్ము ఒక యాత్మనుండి పుట్టించి దాని నుండి దాని జతను పుట్టించి, ఆ యిద్దఱివలన అనేక పురుషులను స్త్రీలను వ్యాపింపఁజేసిన మీ ప్రభువునకు భయపడుఁడు. మీరు ఎవరి పేరుతో ఒకరినొకరు అడుగుకొందురో ఆ దేవునికి భయపడుఁడు. బంధుత్వ విషయమున జాగ్రత్తగా నుండుఁడు. నిశ్చయముగా దేవుఁడు మిమ్ము కనిపెట్టియున్నాఁడు. 2. తండ్రి లేని బిడ్డల ధనము ఆబిడ్డలకిచ్చి వేయుఁడు. మంచిది తీసికొని చెడ్డది ఇయ్యకుఁడు. వారిసొత్తును మీసొత్తుతో కలిపికొని తినివేయకుఁడు. నిశ్చయముగా అది ఘోరపాతకము. 3. తండ్రిలేని అఁడుబిడ్డల విషయమున మీరు న్యాయముచేయలేరని భయపడినచో ఇష్టపడిన ఇతర స్త్రీలను ఇద్దఱునుగాని ముగ్గురనుగాని నలుగురను గాని వివాహమాడుఁడు. మీరు వారి మధ్య న్యాయముగా వర్తింపలేము అని భయపడినచో ఒక్కతెనే వివాహమాడుఁడు. లేక మీకు సొత్తుగానుండు మీ బానిసస్త్రీలను పెండ్లాడుఁడు. ఇట్లు చేయుటలో మీరు అన్యాయముగా వర్తింపరను ఆశయముగలదు. 4. మీరు స్త్రీలను వారి మహర్ సంతసముతో నిచ్చివేయుఁడు. పిదప స్త్రీలు తమ యిష్టముతోనే తమ మహరులో నుండి కొంత భాగము మీకు వదలి పెట్టినచో దానిని సంతోషముతో అనుభవింపుఁడు. 5. దేవుఁడు మీకు జీవనాధారముగఁ జేసిన మీ ధనమును అవివేకులకు నిచ్చివేయకుఁడు. వారికి దానినుండి ఆహారము వస్త్రము లిచ్చుచుండుఁడు. వారిని తగిన మాటలతో తృప్తి పఱుపుఁడు.

6. వబ్‌తలుల్-యతామా-హత్తా-ఇజా-బలగున్-నికాహ ఫఇన్-ఆనస్‌తుమ్-మిన్‌హుమ్-రుష్-దన్-ఫద్‌ఫఉ-ఇలైహిమ్-అమ్-వాలహుమ్-వలా-తాకులూహా-ఇస్రాఫన్-వబిదారన్-అన్‌యక్ బరూ-వమన్ కాన-గనియ్యన్-ఫల్-యస్‌తఫ్-ఫిఫ్-వమన్-కాన-ఫఖీరన్-ఫల్-యాకుల్-బిల్-మఅ్‌రూఫి-ఫఇజా-దఫ్‌తుమ్-ఇలైహిమ్-అమ్-వాలహుమ్-ఫఅష్-హిదూ-అలైహిమ్-వకఫా-బిల్లాహి-హసీబా. 7. లిర్‌రిజాలి-న-సీబుమ్-వల్-అఖ్‌రబూన-మిమ్మా-తరకల్-వాలిదాని-వల్-అఖ్‌రబూన-వలిన్-నిసాఇ-వసీబుమ్-మిమ్మా-తరకల్-వాలిదాని-మిమ్మా-ఖల్ల-మిన్‌హు-ఔ-కసుర-నసీబమ్ మఫ్‌రూజా. 8. వఇజా-హజరల్-ఖిస్మత-ఉలుల్-ఖుర్బా-వల్‌యతామా-వల్-మసాకీను-ఫర్-జుఖూహుమ్-మిన్-హు-వఖూలూ-లహుమ్-ఖౌలమ్-మఅ్‌రూఫా. 8. వల్-యఖ్-షల్లజీన-లౌ-తరకూ-మిన్-ఖల్-ఫిహిమ్-జుర్రియతన్-జిఆఫ్-ఖూ-తలై-హిమ్-ఫల్-యత్త-ఖుల్లాహ-వల్-యఖూలూ-ఖౌలన్-సదీదా. 10. ఇన్నల్లజీన-యాకులూన-అమ్‌వాలల్-యతామా-జుల్మన్-ఇన్నమా-యాకులూన-ఫీ-బుతూ-నిహిమ్-నారన్-వస-యస్-లౌన-సఈరా. 11. యూసీ-కుముల్లాహు-ఫీ-ఔలాదికుమ్-లిజ్‌జకరి-మిస్‌లు-హజ్-జిల్-ఉన్స-యైని-ఫఇన్-కున్న-నిసా-అన్-ఫౌఖస్-నతైని-ఫలహున్న-సులుసా-మాతరక-వఇన్



6. తండ్రిలేని బిడ్డలను వివాహమునకు యుక్తవయస్సు వచ్చునంతవఱకు పరీక్షింపుఁడు. పిదప మీరు వారియందు యోగ్యత చూచినచో వారి ధనమును వారి కప్పగింపుఁడు. వారు పెద్దవారగుదురను తలంపుతో వారిసొత్తును వృథాగాను, తొందరగాను తినివేయకుఁడు. ధనవంతుఁడగు సంరక్షకుఁడు తండ్రిలేని బిడ్డల సొత్తును ముట్టఁగూడదు. బీదవాఁడుగానున్న సంరక్షకుఁడు ధర్మ ప్రకారముగా తినవలెను. పిదప వారిసొత్తును వారి కప్పగించునపుడు దానికి సాక్షులుంచుకొనుఁడు. దేవుఁడు లెక్కచూచుటకు చాలును. 7. తల్లిదండ్రులును,సమీపబంధువులును వదలిన ఆస్తిలో పురుషులకు భాగముగలదు. మఱియు తల్లిదండ్రులును. సమీప బంధువులును వదలిన ఆస్తి తక్కువైనను, ఎక్కువైనను అందు స్త్రీలకును భాగమున్నది. భాగము నియమింపఁబడియున్నది. ఆస్తిని పంచునపుడు బంధువులును, తండ్రిలేని బిడ్డలును బీదవారును వచ్చినచో అందు వారికి కొంత ఒసంగుఁడు. వారితో మంచి మాటలు పలుకుఁడు. 9. ఎవరు తమ పిదప చిన్న చిన్న బిడ్డలను విడిచిపోయి వారి విషయమున భీతి చెందుదురో అట్టివారు భయపడవలెను. వారు దేవునికి భయపడి ధర్మమైన మాటలు పలుకవలెను. 10. ఎవరు తండ్రిలేని బిడ్డలసొత్తును అన్యాయముగా తినుచున్నారో వారు తమ పొట్టలలో అగ్ని నింపుకొనుచున్నారు. వారు శీఘ్రముగానే నరకాగ్నిలో ప్రవేశింతురు. 11. దేవుఁడు మీ బిడ్డల విషయమున, ఆఁడుబిడ్డలకు లభించు భాగమువంటి రెండు భాగములు మగబిడ్డకు నియ్యవలెనని మిమ్ము ఆజ్ఞాపించుచున్నాఁడు. చనిపోయినవానికి ఆఁడుబిడ్డలే యుండి (ఇద్దఱికంటె నెక్కువ మంది యున్నచో) వారికి ఆస్తిలో మూఁడింట రెండు భాగములున్నవి. ఒక్కతె యున్నచో ఆమెకు సగముగలదు. చనిపోయినవానికి బిడ్డలున్నచో ఆతని తల్లిదండ్రులకు ఒక్కొక్కనికి ఆఱింట ఒక భాగముగలదు. చనిపోయిన వానికి బిడ్డలు లేనిచో వాని తల్లిదండ్రులు వారసులగుదురు.

-కానత్-వాహిదతన్-ఫలహన్-నిస్పు-వలి-అబవైహిలి-కుల్లి-వాహిదిమ్-మిన్హు-మస్‌సుదుసు-మిమ్మా-తరక-ఇన్-కాన-లహూ-వలదున్ -ఫ-ఇల్-లమ్ యకుల్-లహూ-వలదున్-వ-వరిసహూ - అబవాహు - ఫలి -ఉమ్మి హిస్ - సులుసు-ఫఇన్ కాన-లహూ-ఇఖ్ వతున్ - ఫలి-ఉమ్మిహిస్ - సుదుసు - మింబత్తి-ది-వసీయ్యతిన్-యూసీ-బిహా - ఔదైనిన్-ఆబాఉకుమ్-వఅబ్ నాఉకుమ్-లాతద్‌రూన - అయ్యుహుమ్ - అఖ్‌రబు లకుమ్ - నఫ్‌అన్. ఫరీ-జతమ్-మినల్లాహి-ఇన్నల్లాహ-కాన-తలీమన్-హకీమా. 12. వలకుమ్-నిస్పు-మాతరక-అజ్‌వాజుకుమ్-ఇల్-లమ్‌యకుల్ -లహున్న-వలదున్-ఫఇన్ -కాన-లహున్న-వలదున్-ఫలకుమ్-రుబుఉ-మిమ్మా-తరక్న-మింబత్-ది-వసీయ్య-తిన్-యూసీన-బిహా-ఔ-దైనిన్-వ-లహున్నర్-రుబుఉ - మిమ్మా-తరక్తుమ్-ఇల్ -లమ్-యకుల్-లకుమ్-వలదున్-ఫఇన్-కాన-లకుమ్-వలదున్-ఫలహున్-నస్-సుముసు-మిమ్మా-తరక్తుమ్-మింబత్తి-ది-వసీయ్యతిన్-తూసూన-బిహా-ఔ-దైనిన్-వ-ఇన్-కాన-రజులున్-యూరసు-కలాలతన్-అవిమ్-రఅ-తున్-వ-లహూ-అఖున్-ఔ-ఉఖ్‌తున్-ఫ-లికుల్లి-వాహిదిమ్-మిన్-హుమస్-సుదుసు-ఫ-ఇన్-కానూ-అక్ సర-మిన్ జాలిక-ఫహుమ్-షురకాఉ-ఫిస్-సులుసి-మింబత్తి-ది-వసీయ్యతిన్-యూసా-బిహా-ఔ-దైనిన్-గైర-ముజారిన్-వసియ్యతమ్-మినల్లాహి-వల్లాహు-తలీమున్-హలీమ్.



అందు ఆతని తల్లికి మూఁడింట ఒక భాగముగలదు. చనిపోయిన వానికి అన్నదమ్ములున్నచో ఆతని తల్లికి ఆఱింట ఒక భాగముగలదు. ఈ ఆస్తిని పంచుట, చనిపోయిన వాని వసియ్యతు (మరణశాసనము)ను, అప్పును తీర్చిన పిదప మిగిలినదానిలోనున్నది. మీతండ్రులలోను మీ కుమారులలోను ఎవరు మీకు ఎక్కువ లాభ కారులో మీకుఁదెలియదు. ఇది దేవుఁడు విధించిన యాజ్ఞ. నిశ్చయముగా దేవుఁడు సర్వజ్ఞుఁడు, వివేచనాపరుఁడు. 12. మీ భార్యలకు బిడ్డలులేనిచో వారు వదలిపెట్టిన ఆస్తిలో మీకు సగము వచ్చును. వారికి బిడ్డలున్నచో వారు వదలి పెట్టిన ఆస్తిలో మీకు నాల్గవభాగముగలదు. ఇది వారు గావించి పోయిన వసియ్యతును, వారి అప్పును తీర్చిన పిదప పంచవలసినది. మీకు బిడ్డలు లేనిచో మీరు వదలిపెట్టిన ఆస్తిలో మీ భార్యలకు నాల్గవ భాగముగలదు. మీకు సంతానమున్నచో మీ స్త్రీలకు మీరు వదలిపెట్టిన ఆస్తిలో ఎనిమిదవ భాగముగలదు. ఇది మీరు చేసిన వసియ్యతు మఱియు మీ యప్పు తీర్చిన పిదప పంచవలసినది. తండ్రియు బిడ్డలును లేని పురుషుఁడు లేక స్త్రీ చనిపోయి వారికి ఒక సోదరుఁడు లేక ఒక చెల్లెలుండినచో వారిలో ఒక్కొక్కనికి ఆఱింట ఒక భాగముగలదు. వారు ఒకనికన్న నెక్కువ మందియున్నచో వారందఱును మూఁడవ భాగములో సరిగా పంచుకొనవలెను. (వారసులకు) నష్టము కలిగింపక చేసిన మరణశాసనమును అప్పును తీర్చిన పిదప ఆస్తిని పంచవలసినది. ఇది దేవు నాజ్ఞ. దేవుఁడు సర్వజ్ఞుఁడు సహనము గలవాఁడు.

13. తిల్‌క-హుదూదుల్లాహి-వ-మన్-యుతి-ఇల్లాహ-వ-రసూలహూ-యుద్-ఖిల్‌హు-జన్నాతిన్-తజ్రీ-మిన్-తహ్‌తిహల్-అన్‌హారు-ఖాలిదీన-ఫీహా-వజాలికల్-ఫౌజుల్-తజీమ్. 14. వమన్-యత్-సిల్లాహ-వ-రసూలహూ-వ-యత తద్ద-హుదూదహూ-యుద్‌ఖిల్‌హు-నారన్-ఖాలిదన్-ఫీహా-వలహూ-తజాబుమ్ - ముహీన్. 15. వల్లాతీ-యాతీనల్-ఫాహిషత-మిన్-నిసాఇకుమ్-ఫన్- తష్‌హిదూ-తలై-హిన్న-అర్-బతతమ్-మిన్‌కుమ్-ఫఇన్-షహిదూ-ఫఅమ్-సికూ-హున్న-ఫిల్-బుయూతి-హత్తా-యత-వఫ్‌ఫా - హున్నల్ మౌతు-ఔ-యజ్-తలల్లాహు - లహున్న - సబీలా. 16. వల్లజాని-యాతియానిహా-మిన్-కుమ్-ఫ-ఆజూహుమా-ఫ-ఇన్-తాబా-వ-అస్‌లహా-ఫ-అత్-రిజూ-తన్-హుమా-ఇన్నల్లాహ-కాన-తవ్వాబర్-రహీమా. 17. ఇన్న-మత్-తౌబతు-అలల్లాహి-లిల్ల-జీన-యత్-మలూనన్-సూఅ-బి-జహాలతిన్-సుమ్మ-యతూబూన మిన్- ఖరిబిన్-ఫ-ఉలాఇక-యతూ-బుల్లాహు-తలైహిమ్-వ-కానల్లాహు-తలీమన్-హకీమా. 18. వ-లైసతిత్-తౌబతు-ల్లిల్ల-జీన-యత్-మలూనస్-సయ్యి-ఆతి-హత్తా-ఇజా-హజర-అహద-హుముల్-మౌతు-ఖాల-ఇన్ని- తుబ్-తుల్-ఆన-వలల్-లజీన-యమూ-తూన-వ-హుమ్-కుఫ్-ఫారున్-ఉలాఇక-ఆత్-తద్నా-లహుమ్-తజాబన్-అలీమా.



13. ఇవి దేవుఁడు నియమించిన ధర్మములు. ఎవరు దేవునికిని ఆతని ప్రవక్తకును విధేయులైయుందురో వారికి దేవుఁడు కాలువలు ప్రవహించు స్వర్గవనములలో నివాసమొసంగును. అందు వారు సదాయుందురు. ఇదియే గొప్పజయము. 14. ఎవరు దేవుని నియమములను అతిక్రమింతురో వారిని దేవుఁడు నరకములో పడవేయును. వారందు సదా యుందురు. వారికి అవమానకరమగు నరక బాధగలదు. 15. మీ స్త్రీలలో నెవరైన వ్యభిచారము చేసినచో, దానికి మీలోని నలుగురు సాక్షులు తీసికొనిరండు, ఆ పిదప వారు సాక్ష్యమిచ్చినచో అట్టి స్త్రీలకు చావు వచ్చునంతవఱకును లేక దేవుఁడు వారి కొఱకు ఏదైన మార్గము నియమించు నంతవఱకును ఇండ్లలో వారిని కట్టిపెట్టుఁడు. 16. మీలో నిద్దఱు రోఁతపని చేసినచో వారిని శిక్షింపుఁడు. ఆ పిదప వారిద్దఱు క్షమాపణకోరి తమ నడవడికను సవరించుకొన్నచో వారిని వదలిపెట్టుఁడు. నిశ్చయముగా దేవుఁడు క్షమాపణ అంగీకరించు వాఁడు, దయాళువు. 17. ఎవరు అజ్ఞానముచే పాపకార్యము చేసి శీఘ్రముగా క్షమాపణ వేఁడుకొనుచున్నారో వారి క్షమాపణ దేవుఁడు తప్పక అంగీకరించును. దేవుఁడు అట్టివారిని క్షమించును దేవుడు సర్వజ్ఞుఁడు, వివేచనాపరుఁడు. 18. పాపకార్యములనే చేయుచుండిన వారిలో నెవ్వనికైన మరణకాలము వచ్చినపుడు నేనిపుడు క్షమాపణ వేఁడుకొనుచున్నానని పలికిన వాని క్షమాపణ అంగీకరింపఁబడదు. అవిశ్వాసులుగానే మృతినొందుచున్న వారి క్షమాపణ కూడ అంగీకరింపఁబడదు. మేము వారికొఱకు బాధాకరమైన శిక్ష సిద్ధపఱచి యున్నాము.

19. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-లా-యహీల్లు-లకుమ్-అన్.తరి-సున్-నిసాఅ-కర్హా. వలా-తత్తే-జులూ-హున్న-లి-తజ్‌హబూ-బి-బత్‌జి మా-ఆతైతుమూ-హున్న-ఇల్లా-అన్-యాతీన-బి-ఫాహి-షతిమ్-ముబయ్యి-నతిన్-వ-తేషిరూ-హున్న-బిల్-మత్‌రూఫి-ఫ-ఇన్-కరిహ్-తుమూ-హున్న-ఫ-తసా-అన్-తక్ రహూ-షైఅన్-వ-యజ్-అలల్లాహు-ఫీహి-ఖైరన్-కసీరా. 20. వ-ఇన్-అరత్తు-ముస్-తిబ్‌దాల-జౌజిన్-మకాన-జౌజిన్-వ-ఆతైతుమ్-ఇహ్-దాహున్న-ఖిన్ తేరన్-ఫలా-తాఖుజూ-మిన్‌హు-షైఅన్-అ-తాఖుజూ-నహూ-బుహ్‌తానన్-వ-ఇస్‌మమ్-ముబీనా. 21. వ-కైఫ-తాఖుజూ-నహూ-వఖద్-అఫ్‌జా-బత్-జుకుమ్-ఇలా-బత్‌జిన్-వ-అఖజ్‌న-మిన్‌కుమ్-మీసాఖ్‌న్-గలీజా. 22. వలాతన్-కిహూ-మా-నకహ్-ఆబా-ఉకుమ్-మినన్-నిసాఇ-ఇల్లా-మాఖద్-సలఫ్-ఇన్నహూ-కాన-ఫాహిషతన్-వ-మఖ్‌తన్-వ-సాఅ-సబీలా. 23. హుర్రిమత్-తలైకుమ్- ఉమ్మ-హాతుకుమ్-వ-బనాతుకుమ్-వ-అఖవాతుకుమ్-వ-తమ్మాతుకుమ్-వ-ఖాలాతు-కుమ్-వబనాతుల్ -అఖి -వబనాతుల్-ఉఖ్‌తి-వ-ఉమ్మ-హాతు-కుముల్లాతీ-అర్-జత్తే-నకుమ్-వ-అఖవాతుకుమ్-మినర్-రజా-తతి-వ-ఉమ్మ-హాతు-నిసాఇకుమ్-వ-రబాఇబు-కుముల్-లాతీ-ఫీ-హుజూరికుమ్-మిన్-నిసాఇ-కుముల్-లాతీ-దఖల్తుమ్-బిహిన్న-ఫ-ఇల్-లమ్-తకూనూ-దఖల్తుమ్-బిహిన్న-ఫలా-జునాహ-తలైకుమ్-వ-హలాఇలు-అబ్‌నాఇ-కుముల్ల జీన-మిన్-అస్‌లాబికుమ్-వ-అన్-తజ్‌మఉ -బైనల్ - ఉఖ్‌తైని-ఇల్లా-మాఖద్-సలఫ్. ఇన్నల్లాహ-కాన-గఫూరర్-రహీమా.



19. ఓ విశ్వాసులారా! బలవంతముగా మీరు స్త్రీలకు వారసులు అగుట మీకు ధర్మముకాదు. మీరిచ్చిన దానినుండి కొంతదీసికొనుటకై వారిని ఆటంక పఱుపకుఁడు. కాని, వారు స్పష్టముగా అసహ్య కార్యముచేసినచో అట్లు చేయవచ్చును. మీరు స్త్రీలతో మంచితనముతో సంసారముచేయుఁడు. వారు మీకు ఇష్టము కానిచో మీ కిష్టములేని విషయమున దేవుఁడు గొప్ప మేలుఉంచి యుండునేమో! 20. ఒక భార్యను విడనాడి వేఱొకతెను పెండ్లి చేసికొనవలెనని యుద్దేశించి అందు మీరు ఒకర్తెకు చాల ధనమిచ్చి యుండినచో దానిలో కొంచెమైనను మరల పుచ్చుకొనకుఁడు. మీరు అన్యాయముగాను స్పష్టమైన పాపముతోను ఆ ధనమును తీసికొందురా? 21. మీ రెట్లు దానిని తీసికొనఁగలరు? మీరు ఒకరితో నొకరు కలిసియున్నారు. భార్యలు మీయొద్ద స్థిరమైన కరారు గైకొని యున్నారు. 22. మీ తండ్రులు వివాహమాడిన స్త్రీలను మీరు పెండ్లాడకుఁడు. కాని ముందు గడచినది (క్షమింపఁబడినది). నిశ్చయముగా ఇది చాల సిగ్గుమాలిన పని, అసహ్యకార్యము, దుర్మార్గము. 23. మీ తల్లులును, మీ కుమార్తెలును, మీ అక్క చెల్లెండ్రును, మీ మేనత్తలును, మీ తల్లుల అక్కచెల్లెండ్రును అన్నదమ్ముల కుమార్తెలును, అక్క చెల్లెండ్రకుమార్తెలును, (1) మీకు పాలిచ్చిన తల్లులు (దాదులు)ను మీకు పాలువరుసతోనైన అక్క చెల్లెండ్రు (దాదుల కుమార్తెలు)ను (2) మీ భార్యల తల్లులును మీరు సంసారముచేసిన మీ భార్యల కుమార్తెలు మీ సంరక్షణలో నుండు వారును మీకు వివాహమునకు నిషేధింపఁబడినవారు. మీరు స్త్రీలతో సంసారము చేయనిచో వారి కూతురులను వివాహమాడుట మీకు దోషము కాదు. మీకు పుట్టిన మీ కుమారుల భార్యలును మీ వివాహమునకు నిషేధింపఁబడినవారు. ఇద్దఱు అక్క చెల్లెండ్రను వివాహమాడుటయును నిషేధింపఁబడినది. కాని పూర్వము గడచినది క్షమింపఁబడినది. నిశ్చయముగా దేవుఁడు క్షమించువాడు, దయాళువు.

24. వల్ ముహ్‌స్తనాతు-మినన్-నిసాఇ-ఇల్లా-మామల-కత్-ఐమానుకుమ్-కితాబల్లాహి-తలైకుమ్-వఉహిల్ల-లకుమ్-మావరాఅ-జాలికుమ్-అన్-తబ్‌తగూ-బిఅమ్వాలికుమ్-ముహ్‌సినీన-గైర-ముసాఫిహీ-న-ఫమస్-తమ్-తత్-తుమ్ - బిహీ-మిన్ హున్న-ఫ-ఆతూహున్న-ఉజూరహున్న-ఫరీజతన్ - వలా-జునాహ-అలైకుమ్-ఫీమా-తరాజైతుమ్-బిహీ-మిమ్‌బత్-దిల్-ఫరీజతి-ఇన్నల్లాహ-కాన-తలీమన్ హకీమా. 25.. వమల్ లమ్-యస్-తతత్-మిన్‌కుమ్-తౌలన్-అన్‌యన్ కిహల్-ముహ్‌సనాతిల్-ముమినాతి-ఫమిమ్-మా-మలకత్-ఐమానుకుమ్-మిన్-ఫత-యాతికుముల్-ముమినాతి-వల్లాహు - అత్-లము-బి-ఈమానికుమ్-బత్-జుకుమ్-మింబత్-జిన్-ఫన్-కిహూ-హున్న-బి-ఇజ్‌ని-అహ్-లిహిన్న-వ-ఆతూహున్న-ఉజూరహున్న-బిల్‌మత్-రూఫి-ముహ్‌సనాతిన్-గైర-ముసాఫి-హతిన్-వలాముత్ - తఖిజాతి-అఖ్‌దానిన్-ఫఇజా-ఉహ్‌సిన్నె-ఫఇన్-అతైన-బి-ఫాహిషతిన్-ఫఅలైహిన్న-నిస్ఫు-మాతలల్-ముహ్‌స నాతి-మినల్-అజాబి-జాలిక లిమన్ -ఖషియల్-తనత-మిన్-కుమ్-వఅన్-తస్‌బిరూ-ఖైరుల్-లకుమ్-వల్లాహు-గఫూరుర్-రహీమ్. 26. యురీ-దుల్లాహు-లి-యుబయ్యిన-లకుమ్-వయహ్‌ది-యకుమ్-సుననల్ లజీన-మిన్ - ఖబ్లికుమ్-వయతూబ-తలైకుమ్-వల్లాహు-తలీమున్-హకీమ్. 27. వల్లాహు-యురీదు-తన్-యతూబ-తలైకుమ్-వయురీదుల్ల జీన-యత్-తబిఊనష్-షహవాతి-అన్-తమీలూ-మైలన్-తజీమా. 28. యురీ-దుల్లాహు-అన్-యుఖఫ్-ఫిఫ-అన్‌కుమ్-వ-ఖులిఖల్-ఇన్సాను-జఈఫా.



24. భర్త గల స్త్రీలను వివాహమాడుట నిషేధింపఁబడినది. కాని మీచేతికి సొత్తుగాలభించు బానిసస్త్రీలు (నిషేధింపఁబడలేదు). దేవుని ధర్మము మీకు విధింపఁబడినది ఆస్త్రీలు దప్ప మిగిలిన వారికి ధనమిచ్చి వ్యభిచారముగ కాకుండ వివాహ బంధమునకు తెచ్చికొనుటను మీరుకోరవచ్చును. ఆపిదప మీరు స్త్రీలతో లాభము పొందిన తరువాత ఆ స్త్రీల కొఱకు నియమింపఁబడియున్న మహరులను ఇచ్చివేయఁడు. మహరు నియమింపఁబడిన తరువాత మీరు ఇష్టపడి ఏదైన నియమించు కొన్నచో మీకు దోషము లేదు. నిశ్చయముగా దేవుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు. 25. స్వతంత్రులగు ముసల్మాను స్త్రీలను వివాహమాడుటకు మీలో శక్తిలేనివారు, మీలోని ముసల్మాను బానిసస్త్రీలను వివాహమాడవచ్చును. మీ విశ్వాసము దేవునికి బాగుగా తెలియును. మీరందఱు ఒకరికొకరు సంబంధించినవారు. కావున బానిస స్త్రీల యజమానుల సెలవుతో వ్యభిచారముగ కాకుండ మఱుగుగా స్నేహము చేయకుండ వివాహ బంధములో తెచ్చికొనుటకై వారిని వివాహమాడి వారి మహరులను ధర్మప్రకారముగా నిచ్చివేయుఁడు. ఆ బానిసస్త్రీలు వివాహమైన పిదప అసహ్యకార్యము చేసినచో స్వతంత్రులగు స్త్రీలకువిధించు శిక్షలో సగముశిక్ష వారికి విధింపుఁడు. మీలో నెవరు కష్టపడుదుమని భయపడుదురో వారు బానిస స్త్రీలను వివాహమాడవచ్చును అనెడి ధర్మముగలదు. మీరు ఓర్పుగలిగి యున్నచో మీకు మంచిది. దేవుఁడు క్షమించువాడు ప్రేమించువాఁడు. 26. దేవుఁడు మీకు స్పష్టముగాఁ దెలుపవలెననియు, మీ పూర్వుల సన్మార్గమును మీకు చూపవలెననియు, మిమ్ము కరుణించి క్షమింపవలెననియు కోరుచున్నాఁడు, దేవుఁడు సర్వజ్ఞుఁడు, వివేచనా పరుఁడు. 27. దేవుఁడు మిమ్ము కరుణింపవలెనని యిష్టపడుచున్నాఁడు. ఎవరు కామమోహములను అనుసరించుచున్నారో వారు, మీరు చాల వంకరగల తప్పుత్రోవలందు పడవలెనని యిష్టపడుచున్నారు. 28. దేవుఁడు మీ భారమును తగ్గింపవలెనని కోరుచున్నాఁడు. మానవుఁడు బలహీనుఁడుగా సృజింపఁబడినాఁడు.

29. యాఅయ్యుహల్లజీన-ఆమనూ-లాతాకులూ-అమ్‌వాలకుమ్-బైనకుమ్-బిల్-బాతిలి-ఇల్లా-అన్-తకూన-తిజారతన్-తన్-తరాజిమ్-మిన్‌కుమ్. వలా-తఖ్-తులూ-అన్-ఫుసకుమ్-ఇన్నల్లాహ-కాన-బికుమ్-రహీ మా. 30. వ-మన్ యఫ్-తల్-జాలిక-ఉద్వానన్-వజుల్మన్-ఫసౌ-ఫ నుస్లీ-హి-నారన్-వకాన-జాలిక-తలల్లాహి-యసీరా. 31. ఇన్-తజ్-తనిబూ-కబాఇర-మాతున్-హౌన-అన్‌హు-నుకఫ్ఫిర్-అన్-కుమ్-సయ్యి ఆతికుమ్-వనుద్-ఖిల్-కుమ్-ముద్ఖలన్-కరీమా. 32. వలా-తతమన్ నౌ-మాఫజ్-జలల్లాహు-బిహీ-బత్-జకుమ్-తలా-బత్-జిన్-లిర్-రిజాలి-నసీబుమ్-మిమ్-మక్ తసబూ-వలిన్-నిసాఇ-నసీబుమ్-మి-మ్-మక్-తసబ్నా-వస్అలుల్లాహ-మిన్-ఫజ్-లిహీ-ఇన్నల్లాహ-కాన-బికుల్లి-షై ఇన్--తలీమా. 33. వలికుల్లిన్ జతల్నా -మవాలియ-మిమ్మా-తరకల్-వాలిదాని-వల్ -అఖ్‌రబూన-వల్ల జీన-తఖదత్-ఐమానుకుమ్-ఫాతూహుమ్-నసీబహుమ్-ఇన్నల్లాహ-కాన-అలా-కుల్లి-షై ఇన్ -షహీదా. 34. అర్‌రిజాలు-ఖవ్వామూన-తలన్-నిసాఇ-బిమా-ఫ జ్-జలల్లాహు-బత్‌జహుమ్-తలా బత్-జిన్-వబిమా-అన్-ఫఖూ-మిన్-అమ్వాలిహిమ్-ఫస్-సా-లిహాతు-ఖానితాతున్-హాఫిజాతుల్-లిల్-గైబి-బిమా-హాఫిజల్లాహు-వల్లాతీ-తఖాఫూన-నుషూజహున్న-ఫఇజూ-హున్న-వహ్-జురూహున్న-ఫిల్-మజాజిఇ-వజ్‌రిబూ-హున్న-ఫఇన్-అతత్-నకుమ్-ఫలా-తబ్‌గూ-తలైహిన్న-సబీలా. ఇన్నల్లాహ-కాన-తలియ్యన్-కబీరా.



29. ఓ విశ్వాసులారా! మీరు ఒకరి సొమ్ము నొకరు అన్యాయముగ తినకుఁడు. కాని పరస్పరము ఇష్టముతో చేయు వ్యాపారము వలన లభించు దానిని తినుఁడు. ఒకరినొకరు చంపుకొనకుఁడు. నిశ్చయముగ దేవుఁడు మీ పై కరుణ గలిగియున్నాఁడు. 30. ఎవఁడు అక్రమముగాను, దౌర్జన్యముగాను అట్లు చేయునో వానిని మేము నరకాగ్నిలో పడవేయుదుము. అది దేవునికి సులభము. 31. మీకు నిషేధింపఁబడు ఘోరపాపములను మీరు వదలుకొన్నచో మీ పాపాట్లను క్షమింతుము. మిమ్ము గౌరవమైన స్థలములో ప్రవేశపెట్టుదుము. 32. దేవుఁడు మీలో కొందఱకు కొందఱిపై నిచ్చియున్న ఘనతను మీరు ఆశింపకుఁడు. పురుషులకు తాము సంపాదించిన దాని నుండి భాగము గలదు. స్త్రీలకు తాము సంపాదించిన దాని నుండి భాగము గలదు. మీరు దేవుని అనుగ్రహమునకై వేడుఁడు. నిశ్చయముగా దేవునికి సర్వము దెలియును. 33. తల్లిదండ్రులును, బంధువులను వదలిన యాస్తికి వారసులను మేము నియమించియున్నాము. మీరు ఎవరితో ఒడంబడిక గావించుకొనియున్నారో వారి భాగమును వారికి ఇచ్చి వేయుఁడు. నిశ్చయముగా దేవుఁడు సర్వమునకు సాక్షిగా నున్నాఁడు. 34. దేవుఁడు కొందఱకు కొందఱిపై ఘనత నొసంగియున్నందునను, పురుషులు తమ ధనమును ఖర్చు చేసినందు చేతను పురుషులు స్త్రీలపై అధికారులు. కావున పతివ్రతలగు స్త్రీలు విధేయతగలిగి, భర్తలు లేని సమయమున దేవుని రక్షణవలన (ధనమును మానమును) కాపాడుదురు. స్త్రీలు అవిధేయత చూపుదురని మీకు భీతియున్నచో వారికి బుద్ధిచెప్పుఁడు. వారిని పడకలో వేఱుగా నుంచుఁడు. వారిని కొట్టుఁడు. ఆ పిదప వారు మీకు విధేయులైనచో వారిని నిందించుటకు త్రోవ వెతకకుఁడు. నిశ్చయముగా దేవుఁడు సర్వాధికుఁడు, గొప్పవాఁడు.

35. వఇన్-ఖిఫ్‌తుమ్-షిఖాఖ-బైనిహిమా-ఫబ్-తసూ-హకమమ్-మిన్-అహ్‌లిహీ-వ-హకమమ్-మిన్-అహ్‌లిహా-ఇన్-యురీదా-ఇస్-లాహన్-యు-వఫ్-ఫిఖిల్లాహు-బైనహుమా. ఇన్నల్లాహ-కాన-తలీమన్-ఖబీరా. 36. వత్-బుదుల్లాహ-వలాతుష్-రికూ బిహీ-షై-అన్-వబిల్-వాలిదైని-ఇహ్-సానన్-వబి-జీల్-ఖుర్బా-వల్-యతామా-వల్-మసాకీని వల్‌జారి-జీల్-ఖుర్బా-వల్-జారిల్-జునుబి-వస్-సాహిబి-బిల్-జమ్‌బి-వబ్-నిన్-సబీలి-వమా-మలకత్-ఐమానుకుమ్-ఇన్నల్లాహ-లా-యుహిబ్బు-మన్‌కాన-ముఖ్తాలన్-ఫఖూరా. 37. అల్లజీన-యబ్-ఖలూన-వ-యామురూనన్నాస-బిల్-బుఖ్లి-వయక్-తుమూన-మా-ఆతాహుముల్లాహు-మిన్-ఫజ్‌లిహీ-వ-అత్-తద్నా-లిల్‌కాఫిరీన-అజాబమ్-ముహీనా. 38. వల్లజీన-యున్ ఫిఖూన-అమ్వాలహుమ్-రిఆ-అన్నాసి-వలా-యూమినూన-బిల్లాహి-వలా-బిల్-యౌమిల్-ఆఖిరి-వ-మన్-యకునిష్-షైతాను-లహూ-ఖరీనన్-ఫసాఅ-ఖరీనా. 39. వమాజా-తలైహిమ్-లౌ-ఆమనూ-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖిరి-వఅన్-ఫఖూ-మిమ్మా-రజఖ-హుముల్లాహు-వ-కానల్లాహు-బిహిమ్-తలీమా.40. ఇన్నల్లాహ-లాయజ్-లిము-మిస్-ఖాల-జర్రతిన్-వఇన్-తకు-హసనతన్-యుజాఇఫ్-హా-వయూతి-మిల్-లదున్హు-అజ్రన్-తజీమా. 41. ఫకై ఫ-ఇజా-జీనా-మిన్‌కుల్లి-ఉమ్మతిమ్-బి-షహీదిన్-వ-జీనా-బిక-తలా-హాఉలాఇ-షహీదా.



35. భార్యభర్తలమధ్య ద్వేషమున్నదని మీకు భీతిగలిగినచో భర్తబంధువుల నుండి ఒక మధ్యవర్తిని భార్య బంధువుల నుండి ఒక మధ్యవర్తిని నియమింపుఁడు. ఆ యిద్దఱు మధ్యవర్తులు సఖ్యము కూర్పనెంచినచో దేవుఁడు, భార్యాభర్తల మధ్య సఖ్యము కూర్చును. నిశ్చయముగా దేవుఁడు సర్వజ్ఞుడు జాగరూకుఁడు. 36. మీరు దేవునే యారాధింపుఁడు. ఆతనికి సాటి కల్పింపకుఁడు. తల్లిదండ్రులకును, బంధువులకును, తండ్రిలేని బిడ్డలకును, పేదలకును, దగ్గఱను, దూరముననుండు ఇరుగుపొరుగువారికిని, స్నేహితులకును, బాటసారులకును, మీకు సొత్తుగా నుండు బానిసలకును, ఉపకారము చేయుఁడు. గర్వించి డంబములాడువారిని నిశ్చయముగ దేవుఁడు ప్రేమింపఁడు. 37. తాము లోభులై ఇతర ప్రజలకు లోభము నేర్పుచు దైవానుగ్రహముచే లభించిన దానిని దాఁచిపెట్టువారిని దేవుఁడు ప్రేమింపఁడు. మేము, అవిశ్వాసుల కొఱకు అవమానకరమగు బాధ సిద్ధపరచియున్నాము. 38. వారు, ప్రజలు చూచి పొగడవలెనని తమ ధనమును ఖర్చుపెట్టుచున్నారు. వారు దేవునిని తుదిదినమును విశ్వసింపరు. సైతాను ఎవనికి స్నేహితుఁడాయెనో వాఁడు చాలా చెడ్డ స్నేహితుఁడు. 39. వారు దేవునిని తుదిదినమును విశ్వసించి, దేవుఁడు వారికిచ్చిన దాని నుండి ఖర్చు చేసియుండినచో వారి కేమి నష్టము గలిగియుండును? దేవునికి వారి విషయము బాగుగఁ దెలియును. 40. నిశ్చయముగా దేవుఁడు రవ్వంతయు అన్యాయము చేయఁడు. సత్కార్యమున్నచో దానిని రెండింతలు చేయును. మఱియు తన యొద్దనుండి గొప్ప పుణ్య ఫలిత మొసంగును. 41. ప్రతి సంఘము నుండి ఒక్కసాక్షిని దెచ్చి వారిపై నిన్ను సాక్షిగా నుంచినపుడు వారి గతి ఏమగునో?

42. యౌ-మ ఇజిన్-యవద్దుల్-లజీన-కఫరూ-వ-తసవ్వర్-రసూల-లౌ-తుసవ్వా-బిహిముల్-అర్-జు-వలా-యక్తుమూ-నల్లహ-హదీసా. 43. యా -అయ్యు-హల్లజీన-ఆమనూ-లాతఖ్-రబున్-సలాత-వ-అన్తుమ్-సుకారా-హత్తా-తత్-లమూ-మా-తఖూలూన-వలా-జునుబన్-ఇల్లా-తబిరీ-సబీలిన్-హత్తా-తగ్‌తసిలూ- వ ఇన్-కున్తుమ్-మర్‌జా-ఔ-అలా-సఫరిన్-ఔ-జాఅ-అహదుమ్-మిన్‌కుమ్-మినల్-గాఇతి-ఔ-లామస్-తుమున్-నిసాఅ-ఫలమ్-తజిదూ-మాఅన్-ఫతయ మ్ముమూ- సఈదన్-తయ్యిబన్-ఫమ్-సహూ-బి-వుజూ-హికుమ్-వ-ఐదీకుమ్-ఇన్నల్లాహ-కాన-అపువ్వన్-గపూరా. 44. అలమ్-తర-ఇలల్ల-జీన-ఊతూ-నసీబమ్-మినల్-కితాబి-యష్-తరూనజ్-జలాలత-వ-యురీదూన-అన్-తజిల్-లుస్-సబీల్. 45. వల్లాహు-అఅ్-లము-బి-అఅ్-దా ఇకుమ్-వకఫా-బిల్లాహి-వలియ్యన్-వకఫా-బిల్లాహి-నసీరా. 46. మినల్ల జీనహాదూ-యుహర్రి-ఫూనల్-కలిమ-అమ్-మవా-జి ఇహీ-వ-యఖూ-లూన-సమిఅ్-నా-వ-అ సైనా-వస్-మఅ-గై-ర-ముస్మఇన్-వ-రా ఇనా-లయ్యమ్-బి-అల్-సినతిహిమ్-వతఅ్-నన్-ఫిద్దీని-వలౌ-అన్నహుమ్-ఖూలూ-సమిఅ్-నా-వఅసై-నా-వస్మఅ్-వన్‌జుర్నా-లకాన-ఖైరల్-లహుమ్-వఅఖ్‌వమ-వలాకిల్-లఅ-న-హాముల్లాహు-బి కుఫ్రిహిమ్-ఫలా- యూమినూన-ఇల్లా-ఖలీలా.



42. ఆ దినము నందు, అవిశ్వాసులై ప్రవక్తకు అవిధేయులై యున్నవారు తాము మట్టితో సమానమైపోయినచో బాగుండునేయని కోరుదురు. వారు దేవునియెదుట ఏ మాటనైనను దాఁచజాలరు. 43. ఓ విశ్వాసులారా! మీరు మత్తులోనున్నపుడు మీరు పలుకునది మీరు గ్రహించునంత వఱకు నమాజును సమీపింపకుఁడు. మీరు ప్రయాణములోనున్నపుడు స్నానము చేయవలసియున్నపుడు స్నానము చేయునంతవఱకును నమాజును సమీపింపకుఁడు. మీరు రోగపీడితులై యున్నపుడును, లేక ప్రయాణములో నున్నపుడును లేక మలమూత్రవిసర్జన చేసివచ్చినపుడును లేక స్త్రీలతో కలిసిన పిదపను మీకు నీళ్లు దొరకనిచో పరిశుద్ధమైన మట్టిని ఉద్దేశించి దానితో మీ ముఖములను చేతులను రాచుకొనుఁడు. నిశ్చయముగ దేవుఁడు క్షమించువాఁడు అనుగ్రహించువాఁడు. 44. గ్రంథములో నొకభాగము పొందినవారిని నీవుచూడలేదా? వారు దుర్మార్గమును కోరుచున్నారు. మీరు కూడ సన్మార్గము తప్పిపోవలెనని వారు కోరుచున్నారు. 45. మీ శత్రువులను దేవుఁడు బాగుగ నెఱుంగును. దేవుని రక్షణయు ఆతని సహాయమును చాలును. 46. కొందఱు యూదులు వాక్యములను తాఱుమాఱు చేయుదురు. 'మేము వింటిమి. అవిధేయులైతిమి' అని వారు పలుకుదురు. నీవు వినుము. నీవు వినకుందువు గాక అనియు, వారు తమ నాలుకలను ఒత్తి 'రా ఇనా' అనియు పలుకుదురు. వారు మతమును నిందించుచున్నారు. వారు "మేమువింటిమి. విధేయులైతిమి. నీవు వినుము. మమ్ముచూడుము" అని పలికినచో వారికి మేలగును. అది సక్రమముగా నుండును. కాని వారి అవిశ్వాసమువలన దేవుఁడు వారిని శపించియున్నాఁడు. కావున వారిలో కొందఱు మాత్రమే విశ్వసించుచున్నారు.

47. యా-అయ్యుహల్ల-జీన-ఊతుల్-కితాబ-ఆమినూ-బిమా-నజ్ జల్నా-ముసద్దిఖల్-లిమా-మతకుమ్-మిన్‌ఖబ్లి-అన్-నత్‌మిస-వుజూహన్-ఫ-నరుద్దహా-తలా-అద్బారిహా-ఔ నల్-తనహుమ్-కమా-లతన్నా-అస్‌హాబస్-నబ్-తి-వ-కాన-అమ్-రుల్లాహి-మఫ్ఊలా. 48. ఇన్నల్లాహ-లాయగ్‌ఫిరు-అన్-యుష్ రక బిహీ-వయగ్-ఫిరు-మాదూన-జాలిక-లిమన్-యషాఉ-వమన్-యుషిక్-బిల్లాహి-ఫఖదిఫ్‌తరా-ఇస్మన్-తజీమా. 49. అలమ్-తర-ఇలల్లజీన-యుజక్కూన-అన్‌ఫసహుమ్-బలిల్లాహు-యుజక్కీ-మన్-యషాఉ-వలాయుజ్ లమూన-ఫతీలా. 50. ఉన్‌జుర్-కైఫ-యఫ్-తరూన-అలల్లా-హిల్-కజిబ-వకఫా-బిహీ-ఇస్మమ్-ముబీనా. 51. అలమ్-తర-ఇలల్లజీన-ఊతూ-నసీబమ్-మినల్-కితాబి-యూమినూన-బిల్-జిబ్ది-వత్-తాగూతి-వయఖూలూన-లిల్ల-జీన-కఫరూ-హాఉలాఇ-అహ్‌దా-మినల్లజీన-ఆమనూ-సబీలా. 52. ఉలాఇ-కల్లజీన-లఅన-హుముల్లాహు-వమన్-యల్-అనిల్లాహు-ఫలన్-తజిద-లహూ-నసీరా. 53. అమ్-లహుమ్-నసీబుమ్-మినల్-ముల్కి-ఫ ఇజల్-లాయూతూ-నన్నాస-నఖీరా. 54. అమ్-యహ్-సుదూనన్నాస తలా-మా-ఆతా-హుముల్లాహు-మిన్-ఫజ్-లిహీ-ఫఖద్-ఆతైనా-ఆల-ఇబ్రాహీమల్-కితాబ-వల్-హిక్మత-వ-ఆతైనా-హుమ్-ముల్కన్-తజీమా.



47. ఓ గ్రంథము గల వారలార! ముఖములను రూపుమాపి వీఁపుతట్టునకు త్రిప్పుటకు ముందు, లేక శనివారమునాఁడు అవిధేయులైనవారు మా శాపము పొందినట్లు మీరు పొందక ముందు, మీయొద్దనున్న గ్రంథమును సత్యపఱచునట్టి మేము పంపిన గ్రంథమును విశ్వసింపుఁడు. దేవునియాజ్ఞ జరిగియే తీరును. 48. నిశ్చయముగా, దేవుఁడు తనకు సాటికల్పించు వానిని క్షమింపఁడు. అది తప్ప నితర పాపమును చేసిన వారిలో తాను ఇష్టపడిన వానిని క్షమించును. ఎవఁడు దేవునికి సాటికల్పించెనో వాఁడు గొప్ప పాపమగు అపనిందను కల్పించెను. 49. తాము పవిత్రులమని తమ్ము తాము కొనియాడుకొనువారిని నీవు చూడలేదా! దేవుఁడు తాను ఇష్టపడినవారిని పవిత్రులఁగఁజేయును. సన్నని దార మంతటి అన్యాయము కూడ వారికి జరుగనేరదు. 50. వారు దేవునిపై నెట్లు అసత్యములు కల్పించుచున్నారో నీవుచూడుము. ఈ స్పష్టమైన పాపమే వారికి చాలును. 51. ఏమి గ్రంథమునుండి కొంతభాగము పొందిన వారిని నీవు చూడలేదా! వారు విగ్రహములను, సైతానును విశ్వసించు చున్నారు. వారు అవిశ్వాసుల విషయమున, ముసల్మానులకంటె అవిశ్వాసులే మిక్కిలి సన్మార్గమందున్నారు అని పలుకుచున్నారు. 52. అట్టివారిని దేవుఁడు శపించియున్నాఁడు. ఎవ్వనిని దేవుఁడు శపించునో వానికి సహాయపడువారు ఎవరును లేరు. 53. వారికి ప్రభుత్వములో భాగమున్నదా? అటులున్నచో వారు ప్రజలకు రవంతయు ఇయ్యనే యియ్యరు. 54. దేవుఁడు తన యనుగ్రహముచే ప్రజలకు నొసంగినదానిపై వారు అసూయపడుచున్నారా! మేము ఇబ్రాహీము సంతతి వారికి గ్రంథమును జ్ఞానమును నిచ్చితిమి, మేము వారికి గొప్పరాజ్య మొసంగితిమి.

55. ఫమిన్-హుమ్-మన్-ఆమన-బిహీ-వమిన్-హుమ్-మన్-సేద్ద-తేన్-హు-వక ఫా-బి-జహన్నమ-సఈరా. 56. ఇన్నల్ల జీన-కఫరూ-బి-ఆయాతినా-సౌఫ-నుస్‌లీహిహ్-నారన్-కుల్లమా-నజీజత్-జులూదుహుమ్-బద్దల్నా-హుమ్-జులూదన్-గైరహా-లియజూఖుల్-తజీబ-ఇన్నల్లాహ-కాన-తజీజన్-హకీమా. 57. వల్లజీన-ఆమనూ-వ తమిలుస్-సాలిహాతి-సనుద్-ఖిలుహుమ్-జన్నాతిన్-తజ్రీ-మిన్-తహ్‌తి-హల్-అన్‌హారు-ఖాలిదీన-ఫీహా-అబదన్-లహుమ్-ఫీహా-అజ్‌వా-జుమ్-ముతహ్‌హరతున్-వనుద్-ఖిలుహుమ్-జిల్లన్‌జలీలా. 58. ఇన్నల్లాహ-యామురుకుమ్-అన్-తుఅద్దుల్-అమానాతి-ఇలా-అహ్‌లిహా-వ ఇజా-హకమ్‌తుమ్-బైనన్-నాసి-అన్-తహ్‌కుమూ-బిల్-తేద్‌లి-ఇన్నల్లాహ-నిఇమ్మా-యఇజు-కుమ్-బిహీ-ఇన్నల్లాహ-కాన-సమీ-తమ్-బసీరా. 59. యా-అయ్యుహల్లజీన-ఆమనూ-అతీ ఉల్లాహ-వఅతీ-ఉర్-రసూల-వ-ఉలిల్-అమ్‌రి-మిన్-కుమ్-ఫ ఇన్-తనా-జతే-తుమ్-ఫీ షైఇన్-ఫరుద్దూహు-ఇలల్లాహి-వర్ రసూలి-ఇన్-కున్తుమ్-తూమినూన-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖిరి-జాలిక-ఖైరున్-వఅహ్‌సను-తావీలా. 60. అలమ్-తర-ఇలల్లజీన-యజ్-ఉమూన-అన్నహుమ్-ఆమనూ-బిమా-ఉన్-జీల-ఇలైక-వమా-ఉన్-జీల-మిన్-ఖబ్లిక-యురీదూన-అన్‌యత-హాకమూ-ఇలేత్-తాగూతి-వఖద్-ఉమిరూ-అన్-యక్‌ఫురూ-బిహీ-వ-యురీదుష్-షైతాను-అన్‌యుజిల్లహుమ్-జలాలమ్-బ-ఈదా.



55. ఆ పిదప వారిలో కొందఱు దానిని నమ్మిరి. కొందఱు దానిని తిరస్కరించిరి. ఆ తిరస్కరించువారికి, దహించు నరకాగ్ని చాలును. 56. నిశ్చయముగా ఎవరు మా సూచనలను తిరస్కరించిరో వారిని మేము నరకాగ్నిలో పడవేయుదుము. వారి చర్మము కాలిపోవునపుడెల్ల దానికి బదులుగ వేఱు చర్మమును వారు బాధ రుచి చూచుటకై కల్పించుచుందుము. నిశ్చయముగ దేవుఁడు సర్వశక్తుఁడు. వివేచనాపరుఁడు. 57. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో క్రిందుగ కాలువలు ప్రవహించు స్వర్గవనములలో వారిని మేము నిశ్చయముగ ప్రవేశపెట్టుదుము. అందు వారు సదా యుందురు. అందు వారికి పవిత్రలగు స్త్రీలు గలరు. వారికి దట్టమైన నీడలో నివాస మొసంగుదుము. 58. మీ యొద్ద అమానతుగా నుంచిన వస్తువులను ఉంచిన వారికిచ్చి వేయుఁడనియు, మీరు ప్రజలమధ్య తీర్పుచేయునపుడు న్యాయముగా తీర్పుచేయుఁడు అనియు దేవుఁడు మిమ్ము ఆజ్ఞాపించుచున్నాఁడు. నిశ్చయముగ దేవుఁడు మీకు సదుపదేశము చేయుచున్నాఁడు. ఆతఁడు సర్వము వినుచు చూచుచున్నాఁడు. 59. ఓ విశ్వాసులారా! మీరు దేవునికి విధేయులు కండు. మఱియు ప్రవక్తకును, మీలోని అధికారులకును మీరు విధేయులుకండు. ఆ పిదప ఏదైన విషయమందు మీకు అభిప్రాయభేదములు గలిగినచో దేవునియందును, తుదిదినమందును మీకు విశ్వాసమున్నచో ఆ విషయమును దేవుని వైపునకును ప్రవక్త వైపునకును మరల్చుఁడు. అది చాలమంచిది. దాని ఫలితము చాల శ్రేష్ఠమైనది. 60. నీకొసంగఁబడిన దానిని నీ పూర్వులకు నొసంగఁబడిన దానిని విశ్వసించితి మని పలుకుచు సైతానువద్ద తీర్పునకై పోఁగోరుచున్న వారిని నీవుచూడలేదా? సైతానును తిరస్కరింపవలెనని వారికి ఆజ్ఞయైయున్నది. సైతాను, వారిని చాల దూరమైన దుర్మార్గములో పడవేయవలెనని కోరుచున్నాఁడు.

61. వ-ఇజా-ఖీల-లహుమ్-తఆలౌ-ఇలా-మా-అన్-జలల్లా
హు-వ-ఇలర్రసూలి-ర ఐతల్-మునాఫిఖీన-యసుద్దూన-
తన్‌క సుదూదా. 62. ఫకైఫ-ఇజా-అసాబత్-హుమ్-
ముసీబతుమ్-బిమా-ఖద్దమత్-ఐదీహిమ్-సుమ్మ-జా ఊక-
-యహ్‌లి-ఫూన-బిల్లాహి-ఇన్-అరద్నా-ఇల్లా-ఇహ్‌--
సానన్-వ-తౌ-ఫీఖా. 63. ఉలా-ఇకల్ల జీన-యత్-
లముల్లాహు-మాఫీ-ఖులూ-బిహిమ్-ఫఅత్-రిజ్-తన్-
హుమ్-వఇజ్-హుమ్-వఖుల్-లహుమ్-ఫీ-అన్-ఫుసిహిమ్-
ఖౌ-లమ్-బలీగా. 64. వమా-అర్సల్నా-మిర్-రసూలిన్-
ఇల్లా-లియుతాఅ-బి-ఇజ్-నిల్లాహి-వలౌ-అన్నహుమ్-
ఇజ్-జలమూ-అన్‌ఫున-హుమ్-జా ఊక-ఫస్తగ్-
ఫరుల్లాహ-వస్తగ్-ఫర-లహుముర్-రసూలు-ల-వ-
జదుల్లాహ-తవ్వాబర్-రహీమా. 65. ఫలా-వరబ్బిక-
లాయూమినూన-హత్తా-యుహక్కి-మూక-ఫీమా-షజర-
బైనహుమ్-సుమ్మ-లాయజిదూ-ఫీ-అన్-ఫుసిహిమ్--
హరజమ్-మిమ్మా-ఖ-జైత-వ-యుసల్లిమూ-తస్లీమా. 66.
వలౌ-అన్నా-కతబ్నా-అలైహిమ్-అనిఖ్‌తులూ-
అన్‌ఫుసకుమ్-అవిఖ్-రుజూ-మిన్-దియారికుమ్-మా-
ఫఅలూహు-ఇల్లా-ఖలీలుమ్-మిన్-హుమ్-వలౌ-
అన్నహుమ్-ఫఅలూ-మా-యూ-అజూన-బిహీ-లకాన-
ఖైరల్-లహుమ్-వ-అషద్ద-తస్-బీతా. 67. వ-ఇజల్-ల-
ఆతైనా-హుమ్-మిల్-లదున్నా-అజ్రన్-అజీమా.
68: వల-హదైనాహుమ్-సిరాతమ్-ముస్తఖీమా.



61. వారిలో "దేవుఁడు పంపిన ఆజ్ఞలను ప్రవక్తను అనుసరించుటకురండు" అని పలికినచో, వంచకులు, తిరస్కరించి నీనుండి మరలిపోవుటను నీవు చూచెదవు. 62. కావున వారు తమచేతులార చేసికొన్న దానికిఁగాను వారికి బాధగలిగినపుడు, దేవుని సాక్షిగా మేము మేలును, ఐక్యమును మాత్రము కోరితిమి అని ప్రమాణములు చేయుచు నీవద్దకు వచ్చునపుడు వారిగతియేమగును! 63. వారి హృదయములలోనున్నది, దేవునికిఁదెలియును.కావున వారినుండి ముఖము త్రిప్పికొనుము. వారికి బుద్ధిచెప్పుము. మఱియు వారినిఁగూర్చి వారి హృదయములలో నాటుకొనునట్టి మాట పలుకుమ. 64. దేవుని సెలవుచే ప్రవక్తను (ప్రజలు) అనుసరింపవలెననియే మేము ప్రతిప్రవక్తను పంపుచున్నాము. వారు తమయాత్మలకు అన్యాయము చేసికొన్నపుడు నీ యొద్దకు వచ్చి దేవుని క్షమాపణవేఁడుకొని యుండినచో వారు దేవునిని క్షమించువానిగను, దయాళువుగను పొందియుందురు. 65. నీ ప్రభువుసాక్షి! వారు తమలోని జగడముల తీర్పునకై నిన్ను పెద్దగాఁజేసికొని నీవు చేయు తీర్పునుగూర్చి వారు తమ మనస్సులలో సంకటపడక సంతోషముతో అంగీకరించునంతవఱకు వారు విశ్వాసులు కానేరరు. 66. మీరు మీ యాత్మలను వధించుకొనుఁడు. లేక మీ యిండ్లను వదలిపొండు అని వారిని మేము ఆజ్ఞాపించినచో వారిలో కొందఱు తప్ప ఎవరును అట్లు చేయరు. మఱియు వారు, తమకుఁగలుగు బోధ ననుసరించినచో వారికి మతస్థిరత్వము గలిగియుండును. 67. అపుడు వారికి గొప్ప పుణ్యఫలిత మొసంగుదుము. 68. సన్మార్గము చూపుదుము.

69. వమన్-యతే-ఇల్లాహ-వర్-రసూల-ఫ-ఉలాఇక-మతల్లజీన-అన్-తమల్లాహు-తలైహిమ్-మినన్-నబియ్యీన-వస్-సిద్దీఖీన-వష్-షుహదాఇ-వస్-సాలిహీన-వహసున-ఉలాఇక-రఫీఖా. 70. జాలికల్-ఫజ్‌లు-మినల్లాహి-వకఫా-బిల్లాహి-తలీమా. 71. యా-అయ్యుహల్లజీన-ఆమనూ-ఖుజూ-హిజ్-రకుమ్-ఫన్-ఫిరూ-సుబాతిన్-అవిన్-ఫిరూ-జమీఅ. 72. వ ఇన్న-మిన్‌కుమ్-లమల్-ల-యుబత్తి-అన్న-ఫఇన్- అసాబత్ కుమ్-ముసీబతున్-ఖాల-ఖద్-అన్-తమల్లాహు-తలయ్య-ఇజ్-లమ్-అకుమ్-మతహుమ్-షహీదా. 73. వలఇన్-అసాబకుమ్-ఫజ్‌లుమ్-మినల్లాహి-లయ ఖూలన్న-కఅల్-లమ్-తకుమ్-బైనకుమ్-వబైనహూ-మవద్దతున్-యాలైతనీ-కున్తు-మఅహుమ్-ఫఅఫూజ-ఫౌజన్-తజీమా. 74. ఫల్-యుఖాతిల్-ఫీ-నబీ-లిల్లా-హిల్ల జీన-యుష్రూనల్-హయాతద్-దున్యా-బిల్-ఆఖిరతి-వమన్-యఖాతిల్-ఫీ-సబీలిల్లాహి-ఫయుఖ్-తల్-ఔ-యగ్లిబ్-ఫసౌఫ-నూతీహి-అజ్రన్-తజీమా. 75. వ మా-లకుమ్-లా తుఖాతిలూన-ఫీ-సబీలిల్లాహి-వల్ముస్-తజ్-తఫీన-మినర్-రిజాలి-వన్-నిసా ఇ-వల్-విల్దానిల్-లజీన-యఖూలూన-రబ్బనా-అఖ్ రిజ్‌నా-మిన్-హాజిహిల్-ఖర్ యతిజ్-జాలిమి-అహ్లూహా-వజ్-తల్-లనా-మిల్-లదున్-క-వలియ్యన్-వజ్-తల్-లనా-మిల్-లదున్-క-నసీరా.



69. ఎవరు దేవునికి ఆతని ప్రవక్తకును విధేయులై యుందురో వారు, దేవుని అనుగ్రహమును పొందిన ప్రవక్తలతోను, సత్యవంతులతోను, షహీదులతోను, సత్ప్రవర్తకులతోను కూడియుందురు. వారి సాంగత్యము చాల మంచిది. 70. అది దేవుని అనుగ్రహము సర్వజ్ఞుఁడగు దేవుఁడే చాలును. 71. ఓ ముసల్మానులార! మీరు మీ ఆయుధములను తీసికొనుఁడు. ఆ పిదప వేఱు వేఱు సైన్యములుగ బయలుదేఱుఁడు. లేక అందఱును కలిసి బయలుదేరుఁడు. 72. మీలో కొందఱు ఆలస్యముచేయువారును గలరు. పిదప మీకేమైన ఆపదగలిగినచో "దేవుఁడు మాపై అనుగ్రహము గలిగియున్నాఁడు. కావున మేము వారి వెంట లేకుంటిమి" అని పలుకుదురు. 73. దేవుని అనుగ్రహము మీకు గలిగినచో, మీ మధ్యను వారి మధ్యను స్నేహము లేకున్నట్లుగ "అయ్యో! మేము వారితో కలిసియుండిన ఎంత బాగుండును. మేము గూడ గొప్ప విజయము పొందియుందుమే" అని పలుకుదురు. 74. కావున ఇహలోక జీవితమునకు బదులుగ పరలోకము స్వీకరించువారు దేవునిమార్గమందు యుద్ధము చేయవలెను. ఎవఁడు యుద్ధము చేసి వధింపఁబడిన లేక జయముపొందిన వానికి గొప్ప పుణ్య ఫలిత మొసంగుదుము. 75. "ఓ మా ప్రభువా! దుష్టులుండు ఈ పురము నుండి మమ్ము తొలఁగింపుము. నీ యొద్దనుండి మాకొఱకు సంరక్షకుని నియమింపుము. నీ యొద్ద నుండి మాకు తోఁడుపడువానిని నియమింపుము. అని పలుకునట్టి బలహీనులగు పురుషులను, స్త్రీలను బిడ్డలను గూర్చి మీ రేల దేవుని మార్గమందు యుద్ధము చేయరు. మీకేమైనది.

76. అల్లజీన-ఆమనూ-యుఖాతిలూన-ఫీ-సబీలిల్లాహి-వల్లజీన-కఫరూ-యుఖాతిలూన-ఫీ-సబీలిత్-తాగూతి-ఫఖాతిలూ-ఔలియా-అష్-షైతాని-ఇన్న-కైదష్--షైతాని-కాన-జఈఫా. 77. అలమ్-తర-ఇలల్లజీన-ఖీల-లహుమ్-కుఫ్-పూ-ఐదియకుమ్-వ-అఖీముస్-సలాత-వ-ఆతుజ్-జకాత-ఫలమ్మా-కుతిబ-అలైహిముల్-ఖితాలు-ఇజా-ఫరీఖుమ్-మిన్హుమ్-యఖ్ షౌ-నన్నాన-క-ఖష్-యతిల్లాహి-ఔ-అషద్ద-ఖష్-యతన్-వఖాలూ-రబ్బనా-లిమ-కతబ్త-అలైనల్-ఖితాల-లౌలా-అఖ్-ఖర్తనా-ఇలా-అజలిన్-ఖరీబిన్-ఖుల్-మతాఉద్-దున్యా-ఖలీలున్-వల్-ఆఖిరతు-ఖైరుల్-లిమనిత్-తఖా. వలా-తుజ్ లమూన-ఫతీలా. 78. ఐనమా-తకూనూ-యుద్-రిక్-కుముల్-మౌతు-వలౌ-కున్తుమ్. ఫీ బురూజిమ్-ముషయ్యదతిన్-వ ఇన్-తుసిబ్-హుమ్-హసనతున్-యఖూలూ-హాజిహీ-మిన్-ఇన్దిల్లాహి-వ ఇన్-తుసిబ్-హుమ్-సయ్యి-అతున్-యఖూలూ-హాజిహీ-మిన్-ఇన్దిక-ఖుల్-కుల్లుమ్-మిన్-ఇన్దిల్లాహి-ఫమా-లి హా-ఉలా ఇల్-ఖౌమి-లాయకా-దూన-యఫ్-ఖహూన-హదీసా. 79. మా-అసాబక-మిన్-హసనతిన్-ఫమినల్లాహి-వమా-అసాబక-మిన్ సయ్యి-అతిన్-ఫమిన్- నఫ్సిక-వ-అర్-సల్నాక-లిన్నాసి-రసూలన్-వకఫా-బిల్లాహి-షమీదా. 80. మన్-యుతి-ఇర్-రసూల-ఫఖద్-అతా-అల్లాహ-వ-మన్-తవల్లా-ఫమా-అర్-సల్నాక-అలైహిమ్-హఫీజా.



76. విశ్వాసులైనవారు దేవుని మార్గమందు యుద్ధము చేయుదురు. అవిశ్వాసులైనవారు సైతానుమార్గమందు యుద్ధము చేయుదురు. కావున మీరు (ఓ విశ్వాసులారా!) సైతాను స్నేహితులపై యుద్ధము చేయుఁడు. నిశ్చయముగ సైతాను కుట్ర బలహీనమైనది. 77. మీ చేతులను ఆఁపుకొనుఁడు. నమాజు స్థిరముగా చేయుఁడు. జకాతు దానము చేయుఁడు. అని ఎవరికి సెలవు గలిగినదో వారికి మరల మీరు యుద్ధము చేయుఁడు అని విధింపఁబడగా వారిలోని కొందఱు దేవునికి భయపడుటకంటె హెచ్చుగా ప్రజలకు భయపడసాగిరి. ఓ మా ప్రభువా! మాకు యుద్ధధర్మమునెందులకు విధించితివి. ఎందులకు మమ్ము కొంతకాలము వదలిపెట్టక పోతివి అని పలుకసాగినట్టివారిని నీవు చూడలేదా! ఇహలోకములోని లాభము కొంచెమే. భయభక్తులు గలవారికి పరలోకము చాల శ్రేష్టమైనది. అందు మీకు రవంతయు అన్యాయము జరుగనేరదు అని పలుకుము. 78. మీ రెచ్చట నుండినను మీకు చావు వచ్చియే తీరును. మీరు గొప్ప కోట బురుజులలోనున్నను చావువచ్చును. ప్రజలు తమకు నేదైన మేలుగలిగినచో "ఇది దేవునివలన లభించినది" అని పలుకుదురు. వారి కేదైన కీడు గలిగినచో "ఇది నీ వలన గలిగినది" అని పలుకుదురు. "సర్వము దేవునివలననే గలుగుచున్నది" అని ఓ ప్రవక్తా! పలుకుము. వారికేమైనది? వారేమాటనైనను గ్రహింపకున్నారు. 79. నీకుఁగలుగు మేలు దేవునివలననే. నీకుఁగలుగు కీడు నీ యాత్మవలననే. మేము నిన్ను ప్రజలకు ప్రవక్తగా పంపియున్నాము, దీనికి దేవుని సాక్ష్యమే చాలును. 80. ఎవఁడు ప్రవక్తకు విధేయుడగునో ఆతఁడు దేవునికి విధేయుఁడాయెను. తిరస్కరించువారిపై మేము నిన్ను రక్షకునిగా పంపలేదు.

81. వ-యఖూలూన-తాఅతున్-ఫఇజా-బరజూ-మిన్-ఇన్-దిక-బయ్యత-తా ఇ-ఫతుమ్-మిన్- హుమ్-గై రల్ల జీ-తఖూలు-వల్లాహు-యక్తుబు-మా-యుబయ్యి-తూన-ఫతత్-రిజ్-తన్-హుమ్-వ-తవక్కల్-తలల్లాహి-వకఫా-బిల్లాహి-వకీలా. 82. అఫలా-యత-దబ్బరూనల్-ఖుర్-ఆన-వలౌ-కాన-మిన్-ఇన్‌ది-గైరిల్లాహి-ల-వజదూ-ఫీహిఖ్-తిలాఫన్-కసీరా. 83. వఇజా-జాఅహుమ్-అమ్రుమ్-మినల్-అమ్ని-అవిల్-ఖౌఫి-తాజాఊ-బిహీ-వలౌ-రద్దూహు-ఇలర్-రసూలి-వఇలా-ఉలిల్-అమ్రి-మిన్-హుమ్-ల-తలి-మహుల్-లజీన-యస్‌తమ్-బితూనహూ-మిన్-హుమ్-వలౌలా-ఫ జ్‌లుల్లాహి-తలై కుమ్-వరహ్మతుహూ-లత్-తబత్-తుముష్-షైతాన-ఇల్లా-ఖలీలా. 84. ఫ-ఖాతిల్-ఫీ-సబీలిల్లాహి-లాతు కల్లపు-ఇల్లానఫ్‌సక-వ-హ్‌రిజిల్-ముమినీన-అసల్లాహు-అన్-యకుఫ్ఫ-బాసల్లజీన-కఫరూ-వల్లాహు-అషద్దు-బాసన్-వ-అషద్దు-తన్‌కీలా. 85. మన్-యష్-ఫత్-షఫా-తతన్--హసనతన్-యకుల్-లహూ-నసీ-బుమ్-మిన్-హా-వ-మన్ యష్-ఫత్-షఫా-తతన్-సయ్యి-అతన్-యకుల్-లహూ-కిఫ్‌లుమ్-మిన్‌హా వ-కానల్లా-హు-తలా-కుల్లి షై-ఇమ్-ముఖీతా. 86. వ-ఇజా-హుయ్యీతుమ్-బితహీయ్యతిన్-ఫహయ్యూ-బి-అహ్-సన-మిన్ హా-ఔ-రుద్దూహా-ఇన్నల్లాహ-కాన-అలా-కుల్లి షై-ఇన్- హసీబా. 87. అల్లాహు-లా-ఇలాహ-ఇల్లా-హువ-లయజ్-మ-తన్న కుమ్-ఇలా-యౌమిల్-ఖియామతి-లారైబ-ఫీహి-వమన్-అస్-దఖు-మినల్లాహి-హదీసా.



81. వారు నీకు విధేయులమైతిమి అని పలుకుదురు. ఆ పిదప నీ యొద్దనుండి వెళ్ళిపోయినపుడు వారిలో కొందఱు రాత్రివేళ నీతో పలికిన దానికి విరుద్ధముగా తమలో తాము ఆలోచన చేయుదురు. వారు ఆలోచన చేయునది దేవుఁడే వ్రాసియుంచుచున్నాఁడు. కావున వారినుండి ముఖమును త్రిప్పికొనుము. దేవునిపై ఆధారపడి యుండుము. కార్యములు నెఱవేర్చుటకు దేవుఁడే చాలును. 82. వారు ఖురానును గూర్చి యోచింపరా! అది దేవుని వలన గాక యితరుల నుండి వచ్చియున్నచో అందు చాల తారతమ్యము లుండి యుండును. 83. వారియొద్దకు శాంతివార్తగాని, భయవార్తగాని వచ్చినచో వారు దానిని చాటుదురు. వారు ఆ వార్తను ప్రవక్తకును తమ అధికారులకును అందఁజేసియుండినచో వారిలో దానిఁగూర్చి విచారింపఁగలవారు తెలిసికొందురు. మీపై దేవుని అనుగ్రహమును ఆతని కృపయును లేకుండినచో కొందరు తప్ప మిగిలిన వారు. సైతానును అనుసరించి యుందురు. 84. కావున నీవు దేవునిమార్గమందు యుద్ధము సలుపుము. నీపై నీ యాత్మ బాధ్యత మాత్రము గలదు. ముసల్మానులను (యుద్ధమునకు) ప్రేరేపింపుము. శీఘ్రముగానే దేవుఁడు అవిశ్వాసుల యుద్ధము ఆఁపివేయును. దేవుఁడు యుద్ధములోను చాల కఠినుఁడు. శిక్షించుటలోను చాల కఠినుఁడు. 85. ఎవఁడు మంచి సిఫారసు చేయునో అందు వానికి నొకభాగము లభించును. ఎవఁడు చెడ్డ సిఫారసు చేయునో అందు వానికి నొకభాగము లభించును. దేవుఁడు సర్వముపై శక్తిగలవాఁడు. 86. ఎవరైన మిమ్ము దీవించినచో, మీరును దానికంటె మేలుగా దీవింపుఁడు. లేక అదే దీవెన తిరిగి పలుకుఁడు. నిశ్చయముగ దేవుఁడు ప్రతి విషయమును గణించువాఁడు. 87. అల్లాఃతప్ప వేఱు దేవుఁడు లేఁడు. నిశ్చయముగా ఆతఁడు మిమ్ము పునరుత్థాన దినమునందు సమావేశపరచును. అందెట్టి సందేహములేదు. దేవుని వాక్కు కంటె నెవరి వాక్కుసత్యమైనది గలదు?

88. ఫమా-లకుమ్-ఫిల్-మునాఫిఖీన-ఫిఅత్తైని-వల్లాహు-అర్-కసహుమ్-బిమా-కసబూ-అ-తురీదూన-అన్-తహ్దూ-మన్-అజల్-లల్లాహు-వమన్-యుజ్-లి-లిల్లాహు-ఫలన్-తజిద-లహూ-సబీలా. 89. వద్దూ-లౌతక్-ఫురూన కమా-కఫరూ-ఫ-తకూనూన-సవా-అన్- ఫలాతత్-తఖిజూ-మిన్-హుమ్-ఔలియాఅ-హత్తా-యుహాజిరూ-ఫీ-సబీలిల్లాహి-ఫ-ఇన్-తవల్-లౌ-ఫఖుజూ హుమ్-వఖ్-తులూహుమ్-హైసు-వజత్-తుమూ హుమ్-వ-లాతత్-తఖిజూ మిన్‌హుమ్-వ-లియ్యున్-వలా-నసీరా. 90. ఇల్-లల్లజీన-యసీలూన-ఇలా-ఖౌమిమ్-బైనకుమ్-వబైన హుమ్-మీసాఖున్-ఔ-జా-ఊ కుమ్-హసిరత్-సుదూరుహుమ్-అన్‌యుఖాతి-లూకుమ్-ఔ-యుఖాతిలూ-ఖౌమహుమ్-వలౌ-షా-అల్లాహు-లసల్లత-హుమ్-తలైకుమ్-ఫల-ఖాతలూకుమ్-ఫ-ఇ-నిత్-తజలూ-కుమ్-ఫలమ్-యుఖాతి-లూకుమ్-వ-అల్-ఖౌ-ఇలైకుముస్-సలమ-ఫమా-జఅ-లల్లాహు-లకుమ్-తలైహిమ్-సబీలా. 91. న-తజిదూన-ఆఖరీన-యురీదూన-అన్-యామనూకుమ్-వ-యామనూ-ఖౌ-మహుమ్-కుల్ల మా-రుద్దూ-ఇలల్-ఫిత్-నతి-ఉర్‌కిసూ-ఫీహా-ఫ ఇల్-లమ్-యత్-త-జీలూ-కుమ్-వ-యుల్- ఖూ ఇలై-కుముస్-నలమ-వ-యు కుఫ్ ఫూ-అయ్‌ది-యహుమ్-ఫ-ఖుజూహుమ్-వఖ్‌తు -లూహుమ్-హైసు-సఖిఫ్-తుమూ-హుమ్-వ-ఉలా-ఇకుమ్-జఅల్నా-లకుమ్-తలైహిమ్-సుల్-తానమ్-ముబీనా.



88. ఓ ముసల్మానులారా! మీకేమైనది. మీరు వంచకుల విషయమున రెండు సంఘములుగ చీలిపోయినారు. దేవుఁడు వారు చేసిన కర్మల వలన వారిని మరలించెను. ఏమి మీరు దేవుఁడు ఎవరిని సన్మార్గమునుండి తప్పించెనో వారిని సన్మార్గమునకుఁ దేగోరుచున్నారా! దేవుఁడు ఎవరిని సన్మార్గము నుండి తప్పించునో వారికిఁగాను నీవు మార్గము పొందఁజాలవు. 89. తాము అవిశ్వాసులైనట్లు మీరు అవిశ్వాసులై తమకు సమానులై పోవలెనని వారు కోరుచున్నారు. కావున వారు తమ గృహములను విడిచి దేవుని మార్గమందు బయలుదేఱి రానంతవఱకు వారిలో నెవ్వరితోనైనను మీరు సఖ్యము చేసికొనకుఁడు. ఆ పిదప వారు తిరస్కరించినచో వారిని పట్టుకొనుఁడు. వారు మీ కెచ్చట దొరుకుదురో అచ్చటనే వారిని వధింపుఁడు. వారిలో ఎవ్వని నైనను స్నేహితునిగాఁగాని సహాయునిగాఁగాని చేసికొనకుఁడు. 90. కాని మీరు ఎవరితో ఒడంబడిక చేసికొని యున్నారో వారితో కలిసికొన్న వారినిగాని లేక ఎవరు మీతోఁగాని తమ కులము వారితోఁగాని యుద్ధము చేయుటకు తమ హృదయములందు సంకటపడుచు మీ యొద్దకు వచ్చెదరో అట్టి వారిని మీరుపట్టకుఁడు. మఱియు చంపకుఁడు. దేవుఁడు కోరినచో మీకంటె వారి కెక్కువ బలమిచ్చియుండును. అపుడు వారు మీతో యుద్ధము చేసియుందురు. కావున వారు మిమ్ము విడిచిపోయి మీతో యుద్ధము చేయక మీతో సంధి చేసికొన్నచో (వారిని వధించుటకు) దేవుఁడు మీకు త్రోవ నొసఁగలేదు. 91. మీ నుండియు తమ కులమువారి నుండియు రక్షణ పొందఁగోరునట్టి యితర వంచక జనులను మీరు చూచెదరు. సమయము దొరకునపుడెల్ల ఉపద్రవములు వారు కల్పింతురు. కావున వారు మిమ్ము వదలక మీతో సంధిచేసికొనక తమ చేతులను (యుద్ధము నుండి) ఆఁపుకొనక యున్నచో వారిని పట్టుకొనుఁడు. వారు మీ కెచ్చట దొరకుదురో అచ్చట వారిని చంపుఁడు. వారినిఁగూర్చి మీకు స్పష్టమైన సనదు ఇచ్చియున్నాము.

92. వ-మా కాన-లిమూ-మినిన్-అన్-యఖ్‌తుల-మూమినన్ ఇల్లా-ఖతఅన్-వ మన్- ఖతల-మూమినన్-ఖతఅన్-ఫతహ్‌రీరు-రఖబతిమ్-మూమినతిన్-వదియతుమ్-ముసల్లమతున్-ఇలా-అహ్‌లిహీ-ఇల్లా-అన్-యస్-సేద్దఖూ-ఫఇన్-కాన-మిన్-ఖౌమిన్-తదువ్విల్-లకుమ్-వహువ-మూమినున్-ఫతహ్‌రీరు రఖబతిమ్-మూమి నతిన్-వఇన్-కాన -మిన్-ఖౌమిమ్ - బైనకుమ్-వ బైనహుమ్-మీసాఖున్-ఫ-దియతుమ్-ముసల్ల-మతున్-ఇలా-అహ్‌లిహీ-వతహ్‌రీరు-రఖబతిమ్-మూమినతిన్-ఫమల్-లమ్-యజిద్-ఫసియాము-షహ్‌రైని-ముత-తాబిఇని-తౌబతమ్-మినల్లాహి-వ-కానల్లాహు-తలీమన్-హకీమా. 93. వమన్-యఖ్‌తుల్-మూమినమ్-ముతఅమ్మిదన్-ఫజజా-ఉహు-జహన్నము-ఖాలిదన్-ఫీహా-వ-గజిబల్లాహు-తలైహి-వ-లఅనహూ-వ-అ-తద్ద-లహూ-తజాబన్-తజీమా. 94. యాఅయ్యు హల్లజీన-ఆమనూ-ఇజా-జరబ్ తుమ్-ఫీ-సబీలిల్లాహి-ఫత బయ్యనూ-వలా తఖూలూ-లిమన్-అల్‌ఖా-ఇలైకుముస్-సలామ-లస్త-మామి-నన్-తబ్-తగూన-తరజీల్-హయాతిద్-దున్యా-ఫఇన్-దల్లాహి-మగానిము-కసీ రతున్-కజాలిక-కున్తుమ్-మిన్-ఖబ్లు-ఫ-మన్న లాహు-తలైకుమ్-ఫతబయ్యనూ-ఇన్నల్లాహ-కాన-బిమా-తత్‌మ లూన-ఖబీరా. 95. లాయస్‌త-విల్-ఖాఇదూన-మినల్-మూమినీస-గైరు-ఉలిజ్-జరరి-వల్-ముజాహిదూన ఫీ సబీల్లాహి-బి-అమ్వాలి-హిమ్-వ-



92. పొరపాటుతో తప్ప ఒక ముసల్మానుఁడు మఱొక ముసల్మానును చంపఁడు. ఎవఁడైన పొరపాటుతో ఒక ముసల్మానును చంపినచో ఆతఁడు ఒక ముసల్మాను బానిసను స్వతంత్రునిగా (ఆజాద్)చేయవలెను. హత్యకు పరిహారధనము వధింపఁబడిన వాని యింటివారికి నొసంగవలెను. కాని వారు క్షమించినచో (అక్కఱలేదు). వధింపఁబడినవాఁడు ముసల్మానుఁడై మీ శత్రువులకు చేరినవాఁడైనచో ఒక ముసల్మాను బానిసను స్వతంత్రునిగా చేయవలెను. వధింపఁబడినవాఁడు మీరు ఒడంబడిక గావించుకొని యున్న జనులకు చేరినవాఁడైనచో హత్యకు పరిహారధనము ఆతని యింటివారి కిచ్చివేయవలెను. మఱియు ఒక ముసల్మాను బానిసను స్వతంత్రునిగా చేయవలెను. శక్తిలేనివాఁడు వరుసగ రెండు నెలలు ఉపవాసముండవలెను. ఇది దేవుఁడు క్షమించుటకుఁగాను విధించెను. దేవుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు. 93. ఎవఁడు కావలెనని యుద్దేశించి ముసల్మానును చంపునో వానికి శిక్ష నరకము. అందువాఁడు చిరకాలముండును. వానిపై దేవుని కోపమును శాపమును గలుగును. వానికొఱకు ఘోరబాధ సిద్ధమై యున్నది. 94. ఓ విశ్వాసులారా! మీరు దేవుని మార్గమందు (యుద్ధమునకై) ప్రయాణమైనపుడు బాగుగ విచారింపుఁడు. మీకు సలాముచేసిన వానిని నీవు ముసల్మానుఁడవు కావు అని చెప్పకుఁడు. ఇహలోక జీవిత ఫలములను మీరు కోరుచున్నారా! దేవునియొద్ద అనేక ఫలితము (గనీమతు) లున్నవి. దీనికి పూర్వము మీరును ఇటులే యుంటిరి. ఆ పిదప దేవుఁడు మిమ్ము అనుగ్రహించెను. కావున విచారింపుఁడు. నిశ్చయముగ దేవునికి మీరు చేయనది తెలియును. 95. ఎట్టి లోపములు లేక యింట కూర్చుండు ముసల్మానులును, తమ ధనమును ప్రాణమును వినియోగించి దేవుని మార్గ మందు ధర్మయుద్ధము సలుపు ముసల్మానులును సమానులు కారు. ఎవరు తమ ధనమును ప్రాణమును వినియోగించి ధర్మయుద్ధము సలుపుదురో వారికి దేవుఁడు ఇంట కూర్చుండియుండు వారికంటె గొప్ప పదవి

అన్-ఫుసిహిమ్-ఫజ్-జలల్లాహుల్-ముజాహి దీన-బి-అమ్వాలిహిమ్-వఅన్-ఫుసిహిమ్-తలల్-ఖాఇదీన-దరజతన్-వకుల్లన్-వ-తదల్లాహుల్-హుస్నా-వ-ఫజ్-జలల్లాహుల్-ముజాహి-దీన-తలల్-ఖాఇదీన-అజ్రన్-తజీమా. 96. దరజాతిమ్-మిన్ హు-వ-మగ్-ఫిరతన్-వరహ్మతన్-వకానల్లాహు-గఫూరర్-రహీమా 97. ఇన్నల్లజీన-తవఫ్-ఫాహుముల్-మలాఇకతు-జాలిమీ-అన్-ఫుసి-హిహ్-ఖాలూ-ఫీమ-కున్తుమ్-ఖాలూ-కున్నా-ముస్-తజ్-అఫీన-ఫిల్-అర్జి ఖాలూ-అలమ్-తకున్-అర్జుల్లాహి-వాసితతన్-ఫ-తుహా-జిరూ-ఫీహా-ఫ-ఉలాఇక-మావాహుమ్-జహన్నము-వసా అత్-మసీరా. 98. ఇల్-లల్-ముస్తజ్-తఫీన-మినర్-రిజాలి-వన్-నిసాఇ-వల్-విల్దాని-లా-యస్-తతీఊన-హీలతన్-వలా-యహ్-తదూన-సబీలా. 99. ఫ-ఉలాఇక-తసల్లాహు-అన్-యత్-పు-వ-అన్-హుమ్-వకానల్లాహు-తపువ్వన్-గపూరా. 100. వమన్-యుహాజిర్-ఫీ-సబీలిల్లాహి-యజిద్-ఫిల్-అర్జి-మురాగమన్-కసీరన్-వసతతన్-వ-మన్-యఖ్‌రుజ్-మిన్-బైతిహీ-ముహాజిరన్-ఇలల్లాహి-వరసూలిహీ-సుమ్మ-యుద్-రిక్ హుల్-మౌతు-వఖద్-వఖతె-అజ్రుహూ-తలల్లాహి-వ-కానల్లాహు-గపూరర్-రహీమా. 101. వ-ఇజా-జరబ్తుమ్-ఫిల్-అర్జి-ఫలైస-అలైకుమ్-జనాహున్-అన్-తఖ్-సురూ-మినస్-సలాతి-ఇన్-ఖిఫ్‌తుమ్-అన్ యఫ్-తిన-కుముల్ల జీన-క ఫరూ-ఇన్నల్-కాఫిరీన-కానూ-లకుమ్-తదువ్వమ్-ముబీనా.



నొసంగియున్నాడు. ఆతడు అందఱకును మంచి వాగ్దానము చేసియున్నాడు. ఇంట కూర్చుండు వారికంటె ధర్మయద్ధము సలుపు వారి పుణ్యఫలితము దేవుడు హెచ్చుగాజేసియున్నాడు. 96. ఆతని యొద్ద నుండి వారికి గొప్ప పదవులును, మన్నింపును, కృపయును గలుగును. దేవుడు క్షమించువాడు. దయాళువు. 97. ఎవరు తమ యాత్మలకు అన్యాయము చేసికొనిరో వారి ప్రాణములను దేవదూతలు తీయునపుడు మీరే స్థితిలో నుంటిరి అని వారి నడుగగా వారు "మేము బలహీనులముగా దేశములో నుంటిమి" అని పలుకుదురు. అపుడు దేవదూతలు "దేవుని భూమి విశాలమైనదిగా లేకుండెనా! మీరు మీ జన్మభూమిని వదలి అందుపోయి యుండవలసినది" గదా అని పలుకుదురు. కావున అట్టివారి నివాసము నరకము. అది చాలు చెడ్డ స్థలము. 98. కాని ఎట్టి ప్రయత్నము చేయఁజాలక, ఎట్టిదారియు పొందఁజాలక నిజముగ బలహీనులుగనున్న పురుషులను, స్త్రీలను, బిడ్డలను. 99. దేవుడు సమీపములోనే క్షమించును. దేవుడు క్షమించువాడు అనుగ్రహించువాడు. 100. దేవుని మార్గమందు ఎవడు తన జన్మభూమిని వదలిపోవునో ఆతడు భూమి మీద చాల స్థలమును సంపత్సౌకర్యములును పొందును. ఎవడు తనయింటిని వదలి దేవునియొక్కయు ఆతని ప్రవక్తయొక్కయు సన్నిధికిపోవలెనని బయలుదేఱిన పిదప ఆతనికి చావు వచ్చునో అతని పుణ్యఫలితము దేవునియొద్ద స్థిరమాయెను. దేవుడు క్షమించువాడు దయాళువు. 101. మీరు భూమిపై ప్రయాణము చేయునపుడు మిమ్ము అవిశ్వాసులు హింసింతురు అనుభయమున్నచో, మీరు నమాజులో కొంతభాగము తగ్గించినచో మీకు దోషము లేదు. నిశ్చయముగా అవిశ్వాసులు మీకు స్పష్టమైన శత్రువులు.

102. వ-ఇజా-కున్త-ఫీహిమ్-ఫ-అఖమ్త-లహుముస్-సలాతఫల్తఖుమ్-తఇఫతుమ్-మిన్ హుమ్-మఅక-వల్-యాఖుజూ-అస్లిహతహుమ్-ఫ ఇజా-సజదూ-ఫల్-యకూనూ-మిన్-వరాఇకుమ్-వల్-తాతి-తఇఫతున్ - ఉఖ్రా-లమ్-యుసల్లూ-ఫల్-యుసల్లూమఅక-వల్-యాఖుజూ-హిజ్రహుమ్-వఅస్-లిహత-హుమ్-వద్దల్ల-జీన-కఫరూ-లౌ-తగ్-ఫులూన-అన్-అస్-లిహతికుమ్-వ-అమ్-తి-తతికుమ్-యమీలూన-తలైకుమ్-మైలతన్-వాహిదతన్-వలా-జునాహ-అలైకుమ్-ఇన్కాన-బికుమ్-అజమ్-మిమ్-మతరిన్-ఔ-కున్తుమ్-మర్జా-అన్-తజుూ-అస్-లిహతకుమ్-వఖుజూ-హిజ్-రకుమ్-ఇన్నల్లాహ-అఅద్ద-లిల్-కాఫిరీన-తజాబమ్-ముహీనా. 103. ఫ-ఇజాఖజైతుముస్-సలాత-ఫజ్-కురుల్లాహ-ఖియామన్-వ-ఖుూదన్-వ-తలా-జునూబికుమ్-ఫ-ఇజత్-మానన్తుమ్-ఫఅఖీ-ముస్సలాత-ఇన్నస్-సలాత-కానత్-తలల్-మూమినీన-కితాబమ్-మౌఖూతా.104. వలా-తహినూ-ఫిబ్-తగా-ఇల్-ఖౌమి-ఇన్-తకూనూ-తా-లమూన-ఫఇన్నహుమ్-యాలమూన-కమా-తాలమూన-వతర్-జూన-మినల్లాహి-మాలాయర్ హి- జూన-వకానల్లాహు-అ-లీమన్-హకీమా. 105. ఇన్నా-అన్-జల్నా-ఇలైకల్-కితాబ-బిల్హఖ్-ఖి-లితహ్కుమ-బైనన్-నాసి-బిమా-అరాకల్లాహు-వలా-తకుల్-లిల్-ఖాఇనీన-ఖసీమా.



102. నీవు ముసల్మానులతో గూడియున్నపుడు వారిని నమాజునకై నిలువబెట్టినపుడు వారిలో కొందఱు తమ ఆయుధములు ధరించి నీ వెంట నమాజులో నిలువవలెను. మరల వారు సజ్దా చేసిన పిదప మీ వెనుకకు పోవలెను. ఇంకను నమాజు చేయకయున్న వారలు నీతోగూడి నమాజుసలుపవలెను. మరల వారు తమ రక్షాకవచమును తమ ఆయుధములను ధరింపవలెను. మీరు మీ ఆయుధముల యెడను సామగ్రియెడను అజాగ్రత్తపడినచో ఒకేసారిగ మీపై పడవలెనని అవిశ్వాసులు కోరుచున్నారు. మీకు వానవలన కష్టము గలిగినచో లేక మీరు రోగపీడితులైనచో మీరు మీ ఆయుధములను ధరింపకున్నచో దోషములేదు. మీరు మీ రక్షణయందు జాగ్రత్త గలిగి యుండుడు. నిశ్చయముగ దేవుడు అవిశ్వాసుల కొఱకు అవమానకరమగు బాధ సిద్ధపఱచి యున్నాడు. 103. మీరు నమాజును పూర్తి చేసిన పిదప నిలిచియు కూర్చుండియు పరుండియు దేవుని స్మరింపుడు. ఆ పిదప మీకు శాంతి గలిగినపుడు నమాజును స్థిరముగా సలుపుడు, నిశ్చయముగా నమాజు ముసల్మానులకు విధియైన ధర్మము, దానికి వేళ నియమింపఁ బడియున్నది. 104. శత్రువును వెంబడించుటలో ధైర్యమును వీడకుడు. మీరు బాధపడుచున్నచో మీవలె వారికిని బాధగలదు. మఱియు వారికి దేవునియందు లేనట్టి ఆశ మీకుఁగలదు. దేవుడు సర్వజ్ఞుడు వివేచనాపరుడు. 105. దేవుడు నీకు తెలిపిన ప్రకారము నీవు ప్రజలమధ్య న్యాయముగ తీర్పుచేయుటకై సత్యమైన గ్రంథము నీకు మే మొసంగితిమి. మఱియు నీవు ద్రోహుల పక్షమున వాదింపకుము.

106. వస్తగ్-ఫిరిల్లాహ-ఇన్నల్లాహ-కాన-గఫూరర్-రహీమా-
107. వలా-తుజాదిల్-తీనిల్లజీన-యఖ్‌తానూన-అన్-
ఫుసహుమ్-ఇన్నల్లాహ-లాయు హిబ్బు-మన్-కాన-
ఖ్వానన్-అసీమా. 108. యస్-తఖ్ ఫూన-మినన్-నాసి-
వలా-యస్‌తఖ్-ఫూన-మినల్లాహి-వహువ-మతీహుమ్-
ఇజ్-యుబయ్యితూన-మా-లాయర్-జా-మినల్-ఖౌలి-వ-
కానల్లాహు-బిమా-యతీ-మలూన-ముహీతా. 109. హా-
అన్తుమ్-హాఉలాఇ-జాదల్తుమ్-తన్ హుమ్-ఫిల్-
హయాతిద్-దున్యా-ఫమన్-యుజాది-లుల్లాహ-తన్‌హుమ్-
యౌమల్-ఖియామతి-తమ్-మన్-యకూను-తలైహిమ్-
వకీలా. 110. వ-మన్-యత్-మల్-నూ-అన్-ఔ-
యజ్‌లిమ్-నఫ్‌సహూ-సుమ్మ-యస్‌తగ్-ఫిరిల్లాహ-
యజిదిల్లాహ-గఫూరర్-రహీమా. 111. వమన్-యక్‌సిబ్-
ఇస్మన్-ఫ ఇన్నమా-యక్సిబుహూ-తలా-నఫ్-సిహీ-
వకానల్లాహు-అలీమన్-హకీమా. 112. వ-మన్-యక్సిబ్-
ఖతీఅతన్-ఔ-ఇస్మన్-సుమ్మ-యర్మి-బిహీ-బరీ-అన్-
ఫఖదిహ్-తమల-బుహ్తానన్-వ-ఇస్మమ్-ముబీనా. 113.
వలౌలా-ఫజ్-లుల్లాహి-అలైక-వరహ్-మతుహూ-ల-
హమ్మత్-తఇఫతుమ్-మిన్-హుమ్-అన్-యుజిల్లూక-
వమా-యుజిల్లూన-ఇల్లా-అన్‌ఫు సహుమ్-వమా-
యజుర్రూనక-మిన్-షైఇన్-వ-అన్ జలల్లాహు-తలైకల్-
కితాబ-వల్-హిక్మత-వ-తల్లమక-మాలమ్-తకున్-తత్-
లము-వకాన-ఫజ్-లుల్లాహి-తలైక-తజీమా.



106. దేవుని క్షమాపణ వేఁడుకొనుము. నిశ్చయముగ దేవుఁడు క్షమించు వాఁడు. దయాళువు. 107. ఎవరు తమ యాత్మలకు ద్రోహము చేసి కొనుచున్నారో వారి పక్షమున నీవు వాదింపకుము. ద్రోహిని పాపిని నిశ్చయముగా దేవుఁడు ప్రేమింపఁడు. 108. వారు ప్రజలఁ జూచి సిగ్గుపడుచున్నారు. వారు దేవునియెడ సిగ్గుపడుట లేదు. దేవునికి ఇష్టము కాని విషయమును గూర్చి వారు రాత్రులందు ఆలోచించునపుడు దేవుఁడు వారితో నున్నాఁడు. వారు చేయునది దేవునికి అధీనమైయున్నది. 109. మీరు వినుఁడు. మీరు వారి పక్షమున ఇహలోక జీవితమందు వాదులాడు చున్నారు. కాని తీర్పు దినమునందు వారి పక్షమున దేవునితో ఎవడు వాదులాడును? వారికై ఎవఁడు రక్షకుఁడు కాఁగలఁడు? 110. ఎవఁడు పాపము చేయునో లేక తనయాత్మకు అన్యాయము చేసికొనునో వాఁడు ఆ పిదప దేవుని మన్నింపు వేఁడికొనినచో వాఁడు దేవుని క్షమించువానిఁగను దయాళువుగను పొందును 111. ఎవఁడు ఏదైన పాపము చేసినచో వాడు తన యాత్మనష్టమే చేసికొనుచున్నాఁడు. దేవుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు. 112. ఎవఁడు తప్పుగాని పాపముగాని చేసి దానిని, నేరముచేయని వేఱొకనిపై మోపునో అట్టివాఁడు తన తలపై అపనిందను స్పష్టమైన పాపమును ధరించును. 113. నీపై దేవుని అనుగ్రహమును ఆతని కృపయు లేకుండినచో వారిలోని కొందఱు నిన్ను న్యాయ మార్గము నుండి తప్పింపఁగోరియుండిరి. వారు తమ యాత్మలను మాత్రమే తప్పుత్రోవఁబడ వేయుచున్నారు. వారు నీ కేమియు నష్టము చేయఁజాలరు. దేవుఁడు నీకు గ్రంథమును జ్ఞానమును నొసంగి నీకుఁదెలియని విషయములను నేర్పెను. దేవుని యనుగ్రహము నీపై చాల గలదు.

114. లాఖైర-ఫీ--కసీరిమ్-మిన్-నజ్వాహుమ్ ఇల్లా-మన్-అమర-బి-సదఖతిన్-ఔ-మత్-రూఫిన్-ఔ-ఇస్లాహిమ్-బైనన్నాసి-వమన్-యఫ్-తల్-జాలికబ్-తిగాఅ-మరజా-తిల్లాహి-ఫసౌఫ-నూతీహి-అజ్ర్-అజీమా. 115. వమన్-యుషాఖిఖిర్-రసూల-మిమ్-బతీది-మా-తబయ్యన-లహుల్-హుదా-వయత్-తబిత్-గైర-సబీలిల్-మూమినీన-నువల్లిహీ-మాతవల్లా-వనుస్-లిహీ-జహన్నమ-వసాఅత్-మసీరా, 116. ఇన్నల్లాహ-లాయగ్ ఫిరు-అన్-యుష్‌రక-బిహీ-వయగ్‌ఫిరు-మాదూన-జాలిక-లిమన్-యషాఉ-వ-మన్-యుష్‌రిక్-బిల్లాహి-ఫఖద్-జల్ల-జలా-లమ్ బఈదా. 117. ఇన్-యద్-ఊన-మిన్-దూనిహీ-ఇల్లా-ఇనా-సన్-వ-ఇన్-యద్-ఊన-ఇల్లా-షైతానమ్-మరీదా, 118. ల-తనహు-ల్లాహు-వఖాల-ల-అత్-తఖిజన్న-మిన్-ఇబాదిక-నసీబమ్-మఫ్-రూజా. 119. వల-ఉజిల్-లన్నహుమ్-వల-ఉమన్ని-యన్నహుమ్-వల-ఆమురన్నహుమ్-ఫల-యుబత్తికున్న-ఆజానల్-అన్-తఆమివల-ఆమురన్న హుమ్-ఫల-యుగయ్యిరున్న-ఖల్-ఖల్లాహి-వమన్-యత్-తఖిజిష్-షైతాన-వలియ్యమ్-మిన్-దూనిల్లాహి-ఫఖద్-ఖసిర-ఖుస్రానమ్-ముబీనా. 120. యఇదుహుమ్-వ-యుమన్నీ-హిమ్-వమా-యయిదు-హుముష్-షైతాను-ఇల్లా-గురూరా. 121. ఉలాఇక-మావాహుమ్-జహన్ను-వ-లాయజిదూన-తన్-హా-మహీసా.



114. వారి రహస్యమైన అనేక ఆలోచనలలో మేలు లేదు. కాని దానమును గూర్చియు, సత్కార్యములను గూర్చియు, ప్రజలమధ్య సంధికూర్చుటను గూర్చియు బోధించునట్టివాని యాలోచనలో మేలున్నది. ఎవఁడు ఈ కార్యములను దేవుని ప్రీతికొఱకు చేయునో వానికి గొప్ప పుణ్యఫలిత మొసంగుదుము. 115. ఎవఁడు తనకు సన్మార్గము స్పష్టపడిన పిదప ప్రవక్తకు వ్యతిరేకముగాఁబోయి ముసల్మానుల మార్గమును వీడి వేఱుత్రోవ ననుసరించునో వాఁడు అవలంబించిన త్రోవవైపునకే వానిని మరల్తుము. వారిని నరకములో పడవేయుదుము. అది చాల చెడ్డ నివాస స్థలము. 116. దేవునికి సాటి కల్పించు విషయమును నిశ్చయముగ దేవుఁడు క్షమింపఁడు, అది తప్ప ఇతర పాపములను తాను ఇష్టపడినవానని క్షమించును. ఎవఁడు దేవునికి సాటి కల్పించెనో వాఁడు. ఘోరమైన దుర్మార్గమున పడెను. 117. అవిశ్వాసులు దేవుని వదలి స్త్రీ (విగ్రహము)లను ప్రార్థించుచున్నారు. వారు దుర్మార్గుఁడగు సైతానును ప్రార్థించుచున్నారు. 118. దేవుఁడు వానిని శపించి యున్నాఁడు, సైతాను "నేను నిశ్చయముగా నీభక్తుల నుండి నియమితమైన భాగము తీసికొందును. 119. వారిని సన్మార్గము నుండి తప్పింతును. వారికి ఆశలు కలిగింతును వారు పశువుల చెవులను చీల్చునట్లును, దేవుని సృష్టిని మార్చునట్లును నేర్పుదును" అని పలికెను. ఎవఁడు దేవుని వదలి సైతానును స్నేహితునిఁగాఁ జేసి కొనెనో వాఁడు స్పష్టమైన నష్టములో పడెను. 120. సైతాను వారికి వాగ్దానము చేయుచున్నాఁడు, వారికి ఆశలు కలిగించు చున్నాఁడు, సైతాను చేయు వాగ్దానములు మోసములు మాత్రమే, 121. అట్టివారి నివాసము నరకము, వారు దాని నుండి తప్పించుకొని పోఁజాలరు.

122. వల్లజీన-ఆమనూ వ-అమిలుస్-సా-లిహాతి-స-నుద్-ఖిలుహుమ్-జన్నాతిన్-తజ్రీ-మిన్-తహ్-తిహల్-అన్-హారు-ఖాలి-దీన-ఫీహా-అబదన్-వత్‌దల్లాహి-హఖ్‌ఖన్-వమన్-అస్‌దఖు-మినల్లాహి-ఖీలా. 123. లైస-బి-అమానియ్యికుమ్-వలా-అమానియ్యి-అహ్‌లిల్-కితాబి-మన్-యత్-మల్-సూఅన్-యజ్‌జ-బిహీ-వలా-యజిద్-లహూ-మిన్-దూనిల్లాహి-వలియ్యన్-వలా-నసీరా. 124. వ-మన్-యత్-మల్-మినస్-సాలిహాతి-మిన్-జకరిన్-ఔ-ఉన్సా-వహువ-ముమినున్-ఫ-ఉలా-ఇక-యద్-ఖులూనల్-జన్నత-వలా-యుజ్-లమూన-నఖీరా. 125. వమన్-అహ్‌సను-దీనమ్-మిమ్మన్-అస్లమ-వజ్-హహూ-లిల్లాహి-వహువ-ముహ్‌సినున్-వత్-తబఅ-మిల్లత-ఇబ్రాహీమ-హనీ-ఫన్-వత్-తఖజల్లాహు, ఇబ్రాహీమ-ఖలీలా. 126. వ-లిల్లాహి-మాఫిస్-సమా-వాతి-వమాఫిల్-అర్‌జి-వకా-నల్లాహు-బికుల్లి షై-ఇమ్-ముహీతా. 127. వయస్ తఫ్-తూనక-ఫిన్-నిసా-ఇ-ఖుల్లిల్లాహు-యుఫ్‌తీ-కుమ్-ఫీ-హిన్న-వ-మాయుత్లా-అలైకుమ్-ఫిల్-కితాబి-ఫీ-యతామన్-నిసాఇల్-లాతీ-లా-తూతూ-నహున్న-మా-కుతిబ-లహున్న-వతర్-గబూన-అన్-తన్-కిహూ-హున్న-వల్-ముస్-తజ్-అఫీన-మినల్-విల్-దాని-వఅన్-తఖూమూ-లిల్-యతామా-బిల్-ఖిస్తి-వమాతఫ్-అలూ-మిన్-ఖైరిన్-ఫఇన్-నల్లాహ-కాన-బిహీ-అలీమా.



122. విశ్వసించి సత్కార్యములు చేసినవారిని, క్రిందుగ కాలువలు ప్రవహించు స్వర్గవనములలో మేము ప్రవేశింపఁజేయుదుము. అందు వారు సదా యుందురు. దేవుని వాగ్దానము సత్యమైనది. దేవుని మాటకంటె సత్యమైనది ఎవరి మాట గలదు! 123. మీ కోరికల ననుసరించిగాని గ్రంథములుగలవారి కోరికల ప్రకారముగాని (మోక్షము) లేదు. ఎవఁడు పాపకార్యము చేయునో వాఁడు దాని శిక్ష అనుభవించును. దేవుఁడు తప్ప ఎవరును వానికి రక్షకుఁడుగాని, సహాయుడుగాని దొరకనేరరు. 124. విశ్వాసులై సత్కార్యములు చేయు స్త్రీలుగాని పురుషులు గాని స్వర్గములో ప్రవేశింతురు. వారికి రవంతయు అన్యాయము జరుగదు. 125. దేవుని యాజ్ఞల శిరసావహించి, సత్కార్యములు చేయుచు, సన్మార్గుఁడగు ఇబ్రాహీమును అనుసరించునట్టివాని మతముకంటె ఎవ్వని మతము శ్రేష్ఠమైనది! దేవుఁడు ఇబ్రాహీమును తన' స్నేహితునిఁగాఁ జేసికొనెను. 126. ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే. సర్వమును దేవుఁడు వ్యాపించియున్నాఁడు. 127. స్త్రీలను గూర్చి గల ధర్మము నిన్ను అడుగుచున్నారు. దేవుఁడు వారి విషయమున సెలవు నొసంగుచున్నాఁడు. తండ్రిలేని స్త్రీల కొఱకు నియమింపఁబడియున్న హక్కులను మీరు వారికియ్యక వారిని పెండ్లాడ కోరుచున్న విషయమును గూర్చియు బలములేని బిడ్డలను గూర్చియు మీకు చదివి వినిపింపబఁడు ఖురాను గ్రంథ వాక్యములను దేవుఁడు మీకుఁ దెలుపుచున్నాఁడు. తండ్రిలేని బిడ్డల విషయమున న్యాయముగ వర్తింపుఁడు అని దేవుఁడు సెలవిచ్చుచున్నాఁడు. అని ఓ ప్రవక్తా! పలుకుము. మీరు చేయు ప్రతి సత్కార్యము దేవునికి తెలియును.

128. వ-ఇనిమ్-రఅతున్-ఖాఫత్-మిమ్-బత్-లిహా-నుషూజన్-ఔ-ఇఅ్రా-జన్-ఫలా-జునాహ-అ-లైహిమా-అన్-యుస్-లిహా-బైనహుమా-సుల్హన్-వస్-సుల్-హు-ఖైరున్-వ-ఉహ్జి-రతిల్-అన్ఫుసుష్-షుహ్-హ-వఇన్తుహ్-సినూ-వతత్-తఖూ-ఫ-ఇన్నల్లాహ-కాన-బిమా-తత్-మలూన-ఖబీరా. 129. వలన్-తస్-త-తీఊ-అన్తత్-దిలూ-బైనన్-నిసా-ఇ-వలౌ-హరస్-తుమ్-ఫలా-తమీలూ-కుల్-లల్మైలి-ఫ-తజరూహా-కల్-ముఅల్ల-ఖతి-వ-ఇన్-తుస్-లిహూ-వతత్తఖూ-ఫఇన్నల్లాహ-కాన-గఫూరర్-రహీమా. 130. వఇన్-యత-ఫర్రఖా-యుగ్-నిల్లాహు-కుల్లమ్-మిన్-సఅతిహీ-వ-కానల్లాహు-వాసిఅన్-హకీమా. 131. వలిల్లాహి-మాఫిస్-సమావాతి-వమా-ఫిల్-అర్జి-వలఖద్-వస్-సైనల్-లజీన- ఊతుల్-కితాబ-మిన్-ఖబ్లికుమ్-వ-ఇయ్యాకుమ్-అనిత్-తఖుల్లాహ. వ-ఇన్తక్-ఫురూ-ఫఇన్న-లిల్లాహి-మా-ఫిస్-సమా-వాతి-వమా-ఫిల్-అర్ జి-వ-కానల్లాహు-గనియ్యన్-హమీదా. 132. వ-లిల్లాహి-మాఫిస్-సమావాతి-వ-మాఫిల్-అర్జి-వ-కఫా-బిల్లాహి-వకీలా. 133. ఇన్-యషా-యుజ్-హిబ్-కుమ్-అయ్యు-హన్నాసు-వ-యాతి-బి-ఆఖరీన-వ-కానల్లాహు-అలా-జాలిక-ఖదీరా. 134. మన్ కాన-యురీదు-సవాబద్-దున్యా-ఫ-ఇన్దల్లాహి-సవాబుద్-దున్యా-వల్-ఆఖిరతి-వ-కానల్లాహు-సమీఅమ్-బసీరా.



والمحصنٰت ٤ النسآء ١٠٠

وَاِنِ امْرَاَةٌ خَافَتْ مِنْۢ بَعْلِهَا نُشُوْزًا اَوْ اِعْرَاضًا فَلَا
جُنَاحَ عَلَيْهِمَآ اَنْ يُّصْلِحَا بَيْنَهُمَا صُلْحًا ۭ وَالصُّلْحُ خَيْرٌ ۭ
وَاُحْضِرَتِ الْاَنْفُسُ الشُّحَّ ۭ وَاِنْ تُحْسِنُوْا وَتَتَّقُوْا فَاِنَّ اللّٰهَ
كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا ١٢٨ وَلَنْ تَسْتَطِيْعُوْٓا اَنْ تَعْدِلُوْا
بَيْنَ النِّسَاۗءِ وَلَوْ حَرَصْتُمْ فَلَا تَمِيْلُوْا كُلَّ الْمَيْلِ فَتَذَرُوْهَا
كَالْمُعَلَّقَةِ ۭ وَاِنْ تُصْلِحُوْا وَتَتَّقُوْا فَاِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا
رَّحِيْمًا ١٢٩ وَاِنْ يَّتَفَرَّقَا يُغْنِ اللّٰهُ كُلًّا مِّنْ سَعَتِهٖ ۭ وَكَانَ
اللّٰهُ وَاسِعًا حَكِيْمًا ١٣٠ وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ
وَلَقَدْ وَصَّيْنَا الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ وَاِيَّاكُمْ اَنِ
اتَّقُوا اللّٰهَ ۭ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ۭ وَكَانَ اللّٰهُ غَنِيًّا حَمِيْدًا ١٣١ وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ
وَمَا فِي الْاَرْضِ ۭ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ١٣٢ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ
اَيُّهَا النَّاسُ وَيَاْتِ بِاٰخَرِيْنَ ۭ وَكَانَ اللّٰهُ عَلٰي ذٰلِكَ
قَدِيْرًا ١٣٣ مَنْ كَانَ يُرِيْدُ ثَوَابَ الدُّنْيَا فَعِنْدَ اللّٰهِ
ثَوَابُ الدُّنْيَا وَالْاٰخِرَةِ ۭ وَكَانَ اللّٰهُ سَمِيْعًۢا بَصِيْرًا ١٣٤ ع ١٥ ١٢

منزل ١

128. భర్త తనతో జగడమాడుననియు తన్ను తిరస్కరించుననియు భార్య భయపడిన యెడల, వారిద్దఱు సమాధానము చేసికొన్నచో వారిపై ఎట్టి దోషము లేదు. సమాధానపడుట చాల మంచిది. మానవులయాత్మలలో పేరాస ఇమిడి యున్నది. మీరు మేలు చేసి భక్తిపరులు కండు. మీరు చేయు కర్మలన్నియు దేవునికిఁ దెలియును. 129. ఆశించినను మీరు స్త్రీలను సమానముగా నుంచఁజాలరు. కావున పూర్తిగ ఒక్కతె పక్షమున వ్రాలి మఱొక స్త్రీని అటు ఇటు లేనట్లుగ వదలిపెట్టకుఁడు. మీరు సవరించికొని భక్తిపరులై యుండినచో నిశ్చయముగ దేవుఁడు క్షమించువాఁడు. దయాళువు. 130. భార్యాభర్తలు వేరైపోయినచో దేవుఁడు తన విశాలమైన అనుగ్రహముచే వారిద్దఱిని ఒకరితో నొకరికి అక్కఱలేనట్లుగాఁజేయును. దేవుఁడు విశాలముగ అనుగ్రహించువాఁడు వివేచనా పరుఁడు. 131. ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే. మీకు పూర్వము గ్రంథము లభించిన వారికిని మీకును దేవునికి భయపడుచుండవలెననియే ఆజ్ఞ చేసితిమి. మీరు తిరస్కరించినచో ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే. దేవుఁడు లక్ష్యము చేయనివాఁడు స్తవనీయుఁడు. 132 ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే. సమస్త కార్యములను నిర్వహించుటకు తానేచాలును. 133. దేవుఁడు కోరినచో ఓ ప్రజలారా! మిమ్ము తొలగించి మీకు బదులుగ నితరులను తేఁగలఁడు. దానిపై దేవునికి శక్తిగలదు. 134. ఎవఁడు ఇహలోక ఫలితమునే కోరునో వానికదియే గలదు. దేవునియొద్ద ఇహలోకము యొక్కయు పరలోకము యొక్కయు ఫలితములున్నవి (అని వాఁడు తెలిసికొనవలెను). దేవుఁడు సర్వము వినుచు చూచుచున్నాఁడు.

135. యాఅయ్యుహల్లజీన-ఆమనూ-కూనూ-ఖ్-వ్వామీన-బిల్-ఖిస్‌తి-షుహదా-అ-లిల్లాహి-వలౌ-తలా-అన్-ఫుసికుమ్-అవిల్-వాలిదైని-వల్-తఖ్-రబీన-ఇన్‌యకున్-గనియ్యన్-ఔ-ఫ-ఖీరన్-ఫల్లాహు-ఔలా-బిహిమా-ఫలాతత్-తబిఉల్-హవా-అన్-తఅ్‌దిలూ-వఇన్-తల్-ఊ-ఔ-తుఅ్-రిజూ-ఫ-ఇన్నల్లాహ-కాన-బిమా-తుఅ్-మలూన-ఖబీరా. 136. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-ఆమినూ-బిల్లాహి-వరసూలిహీ-వల్‌కితా-బిల్లజీ-నజ్‌జల-అలా-రసూలిహీ-వల్-కితా-బిల్లజీ-అన్-జలమిన్‌ఖ్‌బ్లు-వ-మన్-యక్‌ఫుర్-బిల్లహి-వ-మలా-ఇకతిహీ-వ-కుతుబిహీ-వ-రుసులిహీ-వల్-యౌమిల్-ఆఖరి-ఫఖద్-జల్ల-జలాలమ్-బ-ఈదా. 137. ఇన్నల్ల జీన-ఆ-మనూ-సుమ్మ-కఫరూ-నుమ్మ-ఆమనూ-సుమ్మ-క-ఫరూ-సుమ్మజ్-దాదూ-కుఫ్-రల్-లమ్-య-కునిల్లాహు-లియగ్-ఫి-లహుమ్-వలా-లియహ్‌దియ-హుమ్-సబీలా. 138. బష్-షిరిల్-మునాఫిఖీన-బి-అన్న-లహుమ్-తఅ్-జూబన్-అలీమా. 139. అల్లజీన-యత్ తఖి-జూనల్-కా-ఫిరీన-ఔ-లియా-అమిన్-దూనిల్-ముమినీన-అయబ్-తగూన-ఇన్-దహుముల్-ఇజ్-జత-ఫ-ఇన్నల్-ఇజ్-జత-లిల్లాహి-జమీఅ. 140. వ-ఖద్-నజ్ జల-తలైకుమ్-ఫిల్-కితాబి-అన్-ఇజా-సమిఅ్-తుమ్-ఆ-యాతిల్లాహి-యుక్-ఫరు-బిహా-వ-యుస్-తహ్‌జఉ బిహా-ఫలా-తఖ్-ఉదూ-మతహుమ్-హత్తా-యఖూజూ-ఫీ-హదీసిన్-గైరిహీ-ఇన్నకుమ్-ఇజమ్-మిస్-లుహుమ్-ఇన్నల్లాహ-జామి-ఉల్-ము-నాఫిఖీన-వల్-కాఫిరీన-ఫీ-జహన్నమ-జమీఅ.



135. ఓ ముసల్మానులారా! మీరు న్యాయము నందు స్థిరముగా నుండుఁడు. మీకుఁ గాని మీ తల్లిదండ్రులకుఁగాని బంధువులకుఁగాని నష్టము గలిగినను దేవునికొఱకు నిజమైన సాక్ష్యమిండు. ఎదుటి పక్షమువాఁడు ధనవంతుఁడుగఁగాని లేక నిఱుపేదగఁగాని యున్నచో వారియెడ దేవుఁడు మీకంటె నెక్కువ దాక్షిణ్యముగల వాఁడు. కావున న్యాయముచేయుటలో మీ మనోవాంఛలను అనుసరింపకుఁడు. మీరు సాక్ష్యము తాఱుమాఱుచేసినను దాఁచినను అంతయు దేవునికిఁ దెలియును. 136. ఓ ముసల్మానులారా! దేవునియందును, ఆతని ప్రవక్తయందును, ఆతఁడు తన ప్రవక్త కిచ్చిన గ్రంథమందును, పూర్వము పంపిన గ్రంథమునందును స్థిరమగు విశ్వాసము గలిగియుండుఁడు. ఎవఁడు దేవునిని ఆతని దూతలను, ఆతని గ్రంథములను, ఆతని ప్రవక్తలను, తుదిదినమును విశ్వసింపఁడో వాఁడు చాల దూరమైన దుర్మార్గమున పడెను. 137. ఎవరు ముసల్మానులై మరల అవిశ్వాసులై మరల ముసల్మానులై మరల అవిశ్వాసులై అవిశ్వాసమునే వృద్ధి చేసికొనిరో అట్టివారిని దేవుఁడు ఎన్నఁటికిని క్షమింపఁడు. వారికి మార్గము చూపఁడు. 138. ఓ ప్రవక్తా! వంచకులకు దుఃఖకరమైన బాధగలదు అని వారికిఁ దెలుపుము. 139. ఆ వంచకులు ముసల్మానులను వదలి, అవిశ్వాసులను స్నేహితులనుగాఁ జేసికొనుచున్నారు. వారు అవిశ్వాసుల యొద్ద గౌరవమును కోరుచున్నారా! గౌరవ మంతయు దేవుని చేతిలోనున్నది. 140. దేవుని వాక్యములను గూర్చి తిరస్కారమును పరిహాసమును మీరు వినునపుడు అట్లు చేయువారు ఇతర సంభాషణలు ప్రారంభింపనంత వఱకు వారితోఁ గూడి కూర్చుండకుఁడు అని దేవుఁడు మీకు గ్రంథమునందు ఆజ్ఞ చేసి యున్నాఁడు. అట్లు మీరు చేసితిరేని మీరును వారివలె అగుదురు. నిశ్చయముగ దేవుఁడు వంచకులను అవిశ్వాసులను నరకములో ఒక్కచోట చేర్చును.

141. అల్లజీన-యత-రబ్బ సూన-బికుమ్-ఫ-ఇన్-కాన-లకుమ్-ఫత్-హుమ్-మినల్లాహి-ఖాలూ-అలమ్-నకుమ్-మ-అకుమ్-వ-ఇన్-కాన-లిల్-కాఫిరీన-నసీబున్-ఖాలూ-అలమ్-నస్-తహ్-విజ్-అలైకుమ్-వ-నమ్-నత్-కుమ్-మినల్-మూమినీన-ఫల్లాహు-యహ్-కుము-బైనకుమ్-యౌమల్-ఖియా-మతి-వలన్-యజ్-అలల్లాహు-లిల్-కాఫిరీన-తలల్-మూమినీన-సబీలా. 142. ఇన్నల్-మునాఫిఖీన-యుఖాది-ఊ-నల్లాహ-వ-హువ-ఖాది-ఉహుమ్-వ-ఇజా-ఖుమూ-ఇలస్-సలాతి-ఖుమూ-కుసాలా-యురాఊనన్-నాస-వలా-యజ్-కురూనల్లాహ-ఇల్లా-ఖలీలా. 143. ముజబ్-జబీన-బైన-జాలిక-లా-ఇలా-హాఉ-లాఇ-వలా-ఇలా-హాఉ-లాఇ-వమన్-యుజ్-లి-లిల్లాహు-ఫలన్-తజిద-లహూ-సబీలా. 144. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-లాతత్-తఖి-జుల్-కాఫిరీన-ఔలి-యాఅ-మిన్-దూనిల్-మూమినీన-అ-తురీదూన-అన్-తజ్-అలూ-లిల్లాహి-తలైకుమ్-సుల్-తానమ్-ముబీనా. 145. ఇన్నల్-మునాఫిఖీన-ఫిద్-దర్కిల్-అస్-ఫలి-మినన్-నారి-వలన్-తజిద-లహుమ్-నసీరా. 146. ఇల్-లల్ల జీన-తాబూ-వ-అస్-లహూ-వత్-తసేమూ-బిల్లాహి-వ-అఖ్-లసూ-దీనహుమ్-లిల్లాహి-ఫఉలాఇక-మతల్-మూమినీన-వసౌఫ-యూతి ల్లాహుల్-మూమినీన-అజ్రన్-తజీమా. 147. మాయఫ్-తలుల్లాహు-బి-తజా-బికుమ్-ఇన్-షకర్తుమ్-వ-ఆ-మన్తుమ్-వ-కానల్లాహు-షాకిరన్-తలీమా.



141. ఆ వంచకులు మీ విషయమున వేచియున్నారు. కావున మీకు దేవుని వలన జయము లభించినచో ఏమి మేము మీతోఁగూడి యుండ లేదా అని పలుకుదురు. అవిశ్వాసులకు (జయములో) కొంతభాగము లభించినచో వంచకులు వారితో "ఏమి మీతో పోరాడుటకు మాకు శక్తి లేకుండెనా! మేము మిమ్ము ముసల్మానుల నుండి రక్షింపలేదా" అని పలుకుదురు. కావున దేవుఁడు తీర్పుదినమందు మీ మధ్య తీర్పు చేయును. దేవుఁడు ఎన్నఁటికిని అవిశ్వాసులకు ముసల్మానులపై జయము నొసంగఁడు. 142. నిశ్చయముగా వంచకులు దేవుని మోసపుచ్చుచున్నారు. దేవుఁడు వారి మోసమునకు శిక్ష విధించును. వంచకులు నమాజునకు నిలుచునపుడు చాల సోమరితనముతో ప్రజలు చూచుటకు నిలుతురు. వారు దేవుని చాల కొద్దిగా స్మరింతురు. 143. వారు ఇటు అటుకాక మధ్యలో వ్రేలాడుచున్నారు. దేవుఁడు ఎవనికి మార్గము తప్పించెనో వానికొఱకు వేఱుమార్గమునీవు పొందఁజాలవు. 144. ఓ విశ్వాసులారా! మీరు ముసల్మానులను వదలి అవిశ్వాసులను మీ స్నేహితులఁగజేసికొనకుఁడు. ఏమి మీరు మీపై దేవుని స్పష్టమైన నిందకు ప్రమాణము కల్పించి కొనకోరుచున్నారా! 145. నిశ్చయముగా వంచకులు నరకాగ్నికి మిక్కిలి క్రిందిభాగములో నుందురు. వారికి సహాయునిఁగా నెవనిని నీవు పొందఁజాలవు. 146. కాని ఎవరు క్షమాపణ వేఁడుకొని తమ కార్యములను సవరించికొని దేవుని నాశ్రయించి తమ మతమును ప్రత్యేకముగా దేవునికై యవలంబింతురో వారు విశ్వాసులతోఁ గూడియుందురు. త్వరలో దేవుఁడు ముసల్మానులకు గొప్ప పుణ్యఫలత మొసంగును. 147. మీరు కృతజ్ఞత వహించి, విశ్వసించినచో దేవుఁడు మిమ్ము శిక్షించి పొందుఫలమేమి? దేవుఁడు యోగ్యతను గుర్తించువాఁడు, సర్వజ్ఞుఁడు.

148. లాయుహిబ్-బుల్లా-హుల్-జహ్ర-బిస్-సూఇ-మినల్ ఖౌలి-ఇల్లా-మన్-జులిమ-వ-కానల్లాహు-నమీ-అన్-అలీమా. 149. ఇన్తుబ్దూ-ఖైరన్-ఔ-తుఖ్-ఫూహు-ఔ-తత్-ఫూ-అన్-సూఇన్-ఫ-ఇన్నల్లాహ-కాన-అఫువ్వన్-ఖదీరా. 150. ఇన్నల్ల జీన-యక్-ఫురూన- బిల్లాహి-వ-రుసులిహీ-వ-యురీదూన-అన్ యు ఫర్రిఖూ-బైనల్లాహి-వ-రుసులిహీ-వ-యఖూలూన-నూమిను-బి-బఅ్-జిన్-వనక్ఫురు-బి-బఅ్జిన్-వ-యరీదూన అన్ యత్ తఖిజూ-బైన-జాలిక-సబీలా. 151. ఉలాఇక-హుముల్- కాఫిరూన-హఖ్ఖన్-వ-అత్- తద్నా-లిల్-కాఫిరీన-అజాబమ్-ముహీనా. 152. వల్ల జీన-ఆమనూ-బిల్లాహి-వ-రుసులిహీ-వలమ్-యుఫర్రిఖూ-బైన-అహదిమ్-మిన్-హుమ్-ఉలాఇక-సౌఫ-యూతీహిమ్-ఉజూరహుమ్-వ-కానల్లాహు-గఫూరర్-రహీమా. 153. యస్ అలుక-అహ్లుల్- కితాబి-అన్-తునజ్-జిల-అలైహిమ్-కితా-బమ్-మినస్-సమాఇ-ఫఖద్-సఅలూ-మూసా-అక్బర-మిన్-జాలిక-ఫఖాలూ-అరినల్లాహ-జహ్-రతన్-ఫఅఖజత్-హుముస్-సా-ఇఖతు-బి-జుల్మిహిమ్-సుమ్మత్-తఖజుల్-ఇజ్ల-మిమ్-బఅ్ది మా-జాఅత్-హుముల్-బయ్యినాతు-ఫ-అఫైనా అన్-జాలిక-వ-ఆతైనా-మూసా-సుల్-తానమ్-ముబీనా. 154. వ-రఫ్తానా- ఫఖహు-ముత్-తూర-బి-మీసాఖిహిమ్-వ-ఖుల్నా లహుముద్-ఖులుల్-బాబ-సుజ్-జదన్-వ-ఖుల్నా-లహుమ్-లా-తత్-దూ-ఫిస్-సబ్తి-వ-అఖజ్నా-మిన్హుమ్-మీసాఖన్-గలీజా.



148. ఒకరి లోపములను వెల్లడించుటను దేవుఁడు ప్రేమింపఁడు. కాని ఎవ్వనికి అన్యాయము జరిగినదో (వాఁడు వెల్లడింపవచ్చును.) దేవుఁడు సర్వము వినువాఁడు. సర్వము తెలిసినవాఁడు, 149. మీరు ఏదైన సత్కార్యమును వెల్లడించినను లేక దానిని దాఁచినను లేక చెడుగును క్షమించినను, దేవుఁడు క్షమించువాఁడు. సర్వశక్తుఁడు అని యెఱుంగుఁడు. 150.151. ఎవరు దేవునిని ఆతని ప్రవక్తను తిరస్కరించి దేవునియందును ఆతని ప్రవక్తలయందును (విశ్వాస విషయమున, భేధము పాటించుచు కొందఱిని విశ్వసించుచున్నాము. మఱి కొందఱిని తిరస్కరించుచున్నామని చెప్పుచు, దానిమధ్య ఒక మార్గమ కల్పింపకోరుచున్నారో వారు నిజమైన అవిశ్వాసులు. మేము వారి కొఱకు అవమానకరమగు బాధ సిద్ధపఱచియున్నాము. 152. దేవునిని ఆతని ప్రవక్త లందఱిని విశ్వసించి, వారిమధ్య భేదము పాటింపని వారికి దేవుఁడు శీఘ్రముగానే వారి పుణ్యఫలితము లొసంగును. దేవుఁడు క్షమించువాఁడు దయాళువు. 153. వ్రాసిన యొక గ్రంథమును ఆకాశము నుండి తమపై దింపుటకై గ్రంథముగలవారు, నిన్ను అడుగుచున్నారు. వారు దాని కన్న అధికమైన దానిని మూసాను అడిగియున్నారు. వారు "మాకు దేవునిని స్పష్టముగా చూపుము" అని అడిగిరి.కావున వారు గావించిన పాపములకు వారిపై పిడుగుపడెను. పిదప వారు తమకు స్పష్టమైన సూచనలు వచ్చిన తరువాత కూడా ఆవుదూడను (దేవునిఁగా) చేసికొనిరి. పిదప మేము దానిని క్షమించితిమి. మేము మూసాకు స్పష్టమైన బలము నొసంగితిమి. 154. మేము వారి నుండి యొడంబడిక పుచ్చుకొనుటకై వారిపై కొండనెత్తితిమి. మేము వారితో "మీరు సాష్టాంగపడుచు ద్వారమున ప్రవేశింపుఁడు" అని చెప్పితిమి. శనివార ధర్మమును అతిక్రమింపకుఁడు అని వారితో పలికితిమి. మేము వారితో స్థిరమైన ఒడంబడిక చేసికొంటిమి.

155. ఫ-బిమా-నఖ్-జిహిమ్-మీసాఖహుమ్-వ-కుఫ్రిహిమ్-బి-ఆయాతిల్లా హి-వఖత్ లిహి-ముల్-అంబియా-అ-బిగైరి-హఖ్ఖిన్-వఖ్-లిహిమ్-ఖులూబునా-గుల్ఫున్-బల్-తబ-తల్లాహు-తలైహా-బికుఫ్-రిహిమ్-ఫలా-యూమినూన-ఇల్లా-ఖలీలా. 156. వ-బి-కుఫ్రిహిమ్-వ-ఖౌలి-హిమ్-తలా-మర్ యమ-బుహ్తానన్-తజీమా.157. వఖౌ-లిహిమ్-ఇన్నా-ఖతల్-నల్-మసీహ్-ఈసబ్నమర్-యమ-రసూలల్లాహి-వమా-ఖతలూహు-వమా-సలబూహు-వలాకిన్-షుబ్బిహ-లహుమ్-. వ-ఇన్నల్-లజీ-నఖ్-తలఫూ-ఫీహి-లఫీ-షక్కిమ్-మిన్హు. మా -లహుమ్-బిహీ-మిన్-ఇల్మిన్-ఇల్ల-త్తిబా-తజ్-జన్ని-వమా-ఖతలూహు-యఖీనా. 158. బర్-రఫ-తహుల్లాహు-ఇలైహి.వ-కానల్లాహు-తజీజన్-హకీమా. 159. వ-ఇమ్-మిన్-అహ్లిల్-కితాబి-ఇల్లా-ల-యూమిననన్న-బిహీ-ఖబ్ల-మౌతిహీ-వ-యౌమల్-ఖియామతి-యకూను-తలైహిమ్-షహీదా. 160. ఫబి-జుల్మిమ్-మినల్ల-జీన-హాదూ-హర్రమ్నా-తలైహిమ్-తయ్యి-బాతిన్-ఉహిల్లత్-లహుమ్-వ-బిసద్ధిహిమ్-తన్-సబీ-లిల్లాహి-కసీరా. 161. వ-అఖ్-జిహిముర్-రిబా-వ-ఖద్-నుహూ-తన్హు-వ-అక్లిహిమ్-అమ్వా-లన్నాసి-బిల్-బాతిలి-వ-అత్తద్నా-లిల్-కాఫిరీన-మిన్-హుమ్-తజాబన్-అలీమా. 162. లాకినిర్-రాసి-ఖూన-ఫిల్-ఇల్మి-మిన్-హుమ్-వల్-మూ-మి-నూన-యూమినూన-బిమా-ఉన్-జిల-ఇలైక-వ-మాఉన్-జిల-మిన్ ఖబ్లిక-వల్-ముఖీ-మీనస్-సలాత-వల్-మూ-తూనజ్-జకాత-వల్-మూ-మినూన-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖరి-ఉలా-ఇక-స-నూతీ-హిమ్-అజ్రన్-తజీమా.



155. వారు తాము గావించిన ఒడంబడికను త్రెంచుట వలనను, దేవుని సూచనలను తిరస్కరించుటవలనను, అన్యాయముగా ప్రవక్తలను చంపుటవలనను, తమ హృదయములు తెరలోనున్నవి అని చెప్పుటవలనను శిక్షపొందిరి. అట్లుకాదు. వారి అవిశ్వాసము వలన వారి హృదయములపై దేవుఁడు ముద్ర వేసియున్నాఁడు. కావున కొందఱు తప్ప మిగిలిన అనేకులు విశ్వసింపరు. 156,157. వారు తమ తిరస్కారము వలనను, మర్యముపై గొప్ప అపనింద మోపినందు వలనను, దేవుని ప్రవక్తయును, మర్యమునకు పుత్రుఁడును అగు ఈసాను చంపితిమని పలికినందువలనను శిక్షపొందిరి. వారు ఆతని చంపలేదు. మఱియు సిలువపై నెక్కింపలేదు.కాని వారు సందేహమున మునిఁగిరి. ఆతనిఁగూర్చి అభిప్రాయభేదము గలవారు ఆతని విషయమున సందేహించుచున్నారు. ఆతనిఁగూర్చి వారికి వాస్తవమైన విషయము తెలియదు. కాని వారు ఊహను మాత్రము అనుసరించుచున్నారు. నిశ్చయముగ వారు ఆతని వధింపలేదు. 158. కాని దేవుఁడు ఆతనిని తన యొద్దకు ఎత్తికొనెను. దేవుఁడు సర్వశక్తుఁడు వివేచనాపరుఁడు. 159. గ్రంథముగలవారిలో ప్రతిమనుజుఁడును ఈసాను, ఆతని చావునకు పూర్వము విశ్వసించును. ఆతఁడు తీర్పు దినము నందు వారిపై సాక్షియగును.160. యూదుల పాపకార్యముల వలన వారికి ధర్మముగా నున్న అనేక పవిత్ర వస్తువులను మేము నిషేధించితిమి. వారు అనేకులను దేవుని మార్గమునకు ఆటంక పఱచుచుండి నందువలనను, 161. నిషేధింపఁబడిన వడ్డిని పుచ్చుకొనుట వలనను, అన్యాయముగ లోకుల సొమ్ము తినుటవలనను, (ఆ శిక్ష పొందిరి). వారిలో అవిశ్వాసులైనట్టి వారికొఱకు మేము దుఃఖకరమైన బాధ సిద్ధపఱచి యున్నాము. 162. కాని వారిలో స్థిరమైన జ్ఞానము గలవారును, ముసల్మానులును నీ కొసంగఁబడిన దానిని, నీకు ముందు (ప్రవక్తలకు) ఒసంగఁబడిన దానిని నమ్ముచున్నారు. నమాజును స్థిరముగా సలుపువారును, విధిదానము (జకాతు) చెల్లించువారును అల్లాఁయందును తుది దినమందును విశ్వాసము గలవారును, అగునట్టి వారికి మేము గొప్ప పుణ్య ఫలిత మొసంగుదుము.

163. ఇన్నా-ఔ-హైనా-ఇలైక-కమా-ఔ-హైనా-ఇలా-నూహిన్-వన్-నబీయ్యీన-మింబఅ్-దిహీ-వ-ఔ-హైనా-ఇలా-ఇబ్రాహీమ-వ-ఇస్మా-ఈల-వ-ఇస్-హాఖ-వ-యఅ్-ఖూబ-వల్-అస్బాతి-వ-ఈసా-వ-అయ్యూబ-వ-యూనుస-వ-హారూన-వ-సులైమాన-వ-ఆతైనా-దావూద-జబూరా. 164. వ-రుసులన్-ఖద్-ఖసస్నాహుమ్-అలైక-మిన్-ఖబ్లు-వ-రుసులల్-లమ్-నఖ్-సుస్-హుమ్-అలైక-వకల్ల-మల్లాహు-మూసా-తక్లీమా. 165. రుసులమ్-ముబష్-షిరీన-వమున్-జిరీన-లి-అల్లా-య-కూన-లిన్నాసి-అలల్లాహి-హుజ్-జతుమ్-బఅ్-దర్-రుసులి-వ-కానల్లాహు-అజీజన్-హకీమా. 166. లాకిని-ల్లాహు-యష్హదు-బిమా-అన్-జల-ఇలైక-అన్-జలహూ-బి-ఇల్మిహీ-వల్-మలా-ఇకతు-యష్-హదూన-వ-కఫా-బిల్లాహి-షహీదా. 167. ఇన్నల్ల-జీన-కఫరూ-వ-సద్దూ-అన్-సబీ-లిల్లాహి-ఖద్-జల్లూ-జలాలమ్-బఈదా. 168. ఇన్నల్లజీన-కఫరూ-వ-జలమూ-లమ్-యకు-నిల్లాహు-లియగ్-ఫిర-లహుమ్-వలా-లియహ్-దియహుమ్-తరీఖా. 169. ఇల్లా-తరీఖ-జహన్నమ-ఖాలిదీన-ఫీహా-అబదా. వ-కాన-జాలిక-అలల్లాహి-యసీరా. 170. యా-అయ్యు-హన్నాసు-ఖద్-జాఅకు-ముర్-రసూలు-బిల్-హఖ్ ఖి-మిర్-రబ్బికుమ్-ఫ-ఆమినూ-ఖైరల్-లకుమ్-వ-ఇన్-తక్-ఫురూ-ఫ-ఇన్న-లిల్లాహి-మాఫిస్-సమావాతి-వల్-అర్జి-వకా-నల్లాహు-అలీమన్-హకీమా.



163. మేము, నూహునకును ఆతని తరువాత వచ్చిన ప్రవక్తలకును సందేశము (వహీ) పంపినట్లు నీకును సందేశము పంపితిమి. మేము ఇబ్రాహీమునకును, ఇస్మాయీలునకును ఇస్‌హాఖునకును, యాఖూబునకును, ఆతని సంతతివారికిని ఈసాకును, యూనుసునకును, హారూనునకును, సులైమానునకును సందేశము పంపితిమి. మేము దావూదునకు జబూరు గ్రంథ మొసంగితిమి. 164. దీనికి ముందు నీకుఁ దెలిపియున్న ప్రవక్తలకు సందేశము పంపియున్నాము. మేము నీకుఁ దెలుపకయున్న ప్రవక్తలకును సందేశము పంపియున్నాము. దేవుఁడు మూసాతో ప్రత్యేకముగ మాటలాడెను. 165. దేవుఁడు, ప్రవక్తలు వచ్చిన పిదప జనులు తనపై సాకు పెట్టకుండుటకై సంతోషవార్త వినిపించు వారలుగను, భయ బోధ చేయు వారలుగను జేసి ఆ ప్రవక్తలను పంపెను. దేవుఁడు, సర్వశక్తుఁడు వివేచనాపరుఁడు. 166. కాని దేవుఁడు , నీకు పంపిన గ్రంథమును గూర్చి తాను దానిని జ్ఞానపూర్వకముగా పంపెను అని సాక్ష్యమిచ్చుచున్నాఁడు. దేవదూతలుకూడ సాక్షులుగా నున్నారు. దేవుని సాక్ష్యమే చాలును. 167. అవిశ్వాసులై దేవుని మార్గమునకు ఇతరులను ఆటంకపఱచినవారు చాల దూరమైన దుర్మార్గమున పడియున్నారు. 168. అవిశ్వాసులై అన్యాయము చేసినట్టివారిని దేవుఁడు క్షమించువాఁడు గాని, సన్మార్గము చూపువాఁడుగాని కాఁడు. 169. కాని వారికి నరకమార్గము చూపును. అందు వారు సదా యుందురు. ఇది దేవునికి చాల సులువైన పని. 170. ఓ జనులారా! మీ ప్రభువు నుండి సత్యము దీసికొని మీ యొద్దకు ప్రవక్త వచ్చియున్నాఁడు. కావున మీరు విశ్వసింపుఁడు. మీకు మేలగును. మీరు విశ్వసింపనిచో ఆకాశములలో భూమిలోనున్న సమస్తము దేవునిదే అని తెలిసికొనుఁడు. దేవుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు.

171. యాఅహ్-లల్-కితాబి-లాతగ్లూ-ఫీ-దీనికుమ్-వలా-తఖూలూ-తలల్లాహి-ఇల్-లల్-హఖ్ఖ్-ఇన్నమల్-మసీహు-ఈసబ్ను-మర్యమ-రసూ-లుల్లాహి-వ-కలిమ-తుహూ-అల్-ఖాహా-ఇలా-మర్యమ-వ-రూహుమ్-మిన్-హు-ఫ-ఆమినూ-బిల్లాహి-వ-రుసులిహీ-వలా-తఖూలూ-సలాస-తున్-ఇన్తహూ-ఖైరల్-లకుమ్-ఇన్న-మల్లాహు ఇలాహున్-వాహిదున్-సుబ్-హానహూ-అన్-యకూన-లహూ-వలదున్-లహూ-మాఫిస్-సమావాతి-వమా-ఫిల్-అర్జి-వ-కఫా-బిల్లాహి-వకీలా. 172. లన్-యస్-తన్-కిఫల్-మసీహు-అన్-యకూన-తబ్దల్-లిల్లాహి-వలల్-మలా-ఇక-తుల్-ముఖ్-రబూన-వ-మన్-యస్తన్-కిఫ్-తన్-ఇబా-దతిహీ-వయస్తక్-బిర్-ఫస-యహ్-మరుహుమ్-ఇలైహి-జమీతే 173. ఫ-అమ్మల్-లజీన-ఆమనూ-వత-మిలుస్-సాలిహాతి-ఫ-యువఫ్-ఫీహిమ్-ఉజారహుమ్ వ-యజీ-దుహుమ్-మిన్-ఫజ్లిహీ-వ-అమ్మల్-లజీనస్-తన్కఫూ-వస్తక్-బరూ-ఫయు-తజ్-జిబుహుమ్-తజాబన్-అలీమా. 174. వలా-యజిదూన-లహుమ్-మిన్-దూనిల్లాహి-వ-లీయ్యున్-వలా-నసీరా. 175. యా-అయ్యుహన్నాసు-ఖద్ జాఅకుమ్-బుర్-హానుమ్-మిర్-రబ్బికుమ్-వ-అన్-జెల్నా-ఇలైకుమ్-నూరమ్-ముబీనా. 176. ఫఅమ్మల్-లజీన-ఆమనూ-బిల్లాహి-వత్-తసమూ-బిహీ-ఫ-సయుద్-ఖిలుహుమ్-ఫీ-రహ్మతిమ్-మిన్హు-వ-ఫజ్లిన్-వయహ్-దీహిమ్-ఇలైహి-సిరాతమ్-ముస్తఖీమా.



171. ఓ గ్రంథము గలవారలార! మీరు మీ మతము నందలి హద్దులను మీఱకుఁడు. దేవునిఁగూర్చి సత్యము తప్ప వేఱుమాట పలుకకుఁడు. నిశ్చయముగా మర్యము కుమారుఁడగు ఈసా, దేవుని ప్రవక్తయు దేవుఁడు మర్యమునకు పంపిన తనవాక్కును, దేవుని నుండి వచ్చిన ఆత్మయు మాత్రమే. కావున దేవునిని ఆతని ప్రవక్తలను విశ్వసింపుఁడు. దైవములు ముగ్గురున్నారని పలుకకుఁడు. దానిని మానుకొనుఁడు. మీకు మేలగును. నిశ్చయముగా దేవుఁడు ఒక్కఁడే. దేవునికి పుత్రులుండుట తగదు. ఆకాశములలోను భూమిలోనున్న సమస్తము ఆతనిదే. దేవుని సంరక్షణయే చాలును. 172. ఈసాగాని, దేవుని సన్నిధానము పొందిన దేవదూతలుగాని, తాము దేవునికి దాసులుగ నుండుటను అవమానమని తలంపరు. ఎవరు, దేవుని నారాధించుటను తిరస్కరించి గర్వము వహింతురో వారందఱిని దేవుఁడు తనయొద్దకు రప్పించును. 173. ఆ పిదప ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో వారికి వారి పుణ్యఫలితములు పూర్తిగ నొసంగి తన అనుగ్రహము వారికి మఱింతహెచ్చుగా నొసంగును. ఎవరు తిరస్కరించి, గర్వము వహించిరో వారికి దుఃఖకరమైన బాధ నొసంగును. 174. దేవుఁడు తప్ప మఱెవ్వరును సంరక్షించు వారుగాని సహాయపడువారుగాని యుండఁబోరు. 175. ఓ జనులారా! మీ ప్రభువునుండి మీ యొద్దకు ప్రమాణము (సన్నదు) వచ్చియున్నది. మేము మీ యొద్దకు స్పష్టమైన జ్యోతిని పంపియున్నాము. 176. కావున, ఎవరు దేవుని విశ్వసించి ఆతనినే ఆశ్రయించియున్నారో వారిని దేవుఁడు తన దయానుగ్రహములకు పాత్రులుగఁజేసి తన వద్దకు చేరునట్లుగ సన్మార్గము చూపును. 177. "కలాలా' 'ను గూర్చిన ధర్మము నిన్ను అడుగుచున్నారు. దేవుఁడు 'కలాలా'ను గూర్చిన ధర్మము మీకుఁదెలుపుచున్నాఁడు అని ఓ ప్రవక్త పలుకుము. ఎవఁడైన పురుషుఁడు బిడ్డలు లేక చనిపోయి ఆతనికి ఒక సహోదరియున్నచో ఆతని ఆస్తిలో ఆమెకు సగమున్నది. బిడ్డలు లేక చనిపోయిన సహోదరి ఆస్తికి ఆమె సహోదరుఁడు వారసుఁడగును.

177. యస్-తఫ్తూనక-ఖులిల్లాహు-యుఫ్తీకుమ్-ఫిల్ కలాలతి-ఇనిమ్-రు-ఉన్-హలక-లైసలహూ-వలదున్-వలహూ-ఉఖ్తున్-ఫలహా-నిస్ఫు-మాతరక-వహు-వ-యరిసు-హా-ఇల్-లమ్-యకుల్-లహా-వలదున్-ఫఇన్-కానతస్-నతైని-ఫలహుమస్-సు-లుసాని-మిమ్మా-తరక-వ-ఇన్-కానూ-ఇఖ్-వతర్-రిజాలన్-వనిసా-అన్-ఫలిజ్-జకరి-మిస్లు-హజ్జిల్-ఉన్-సయ్యిని-యుబయ్యి-నుల్లాహు-లకుమ్-అన్-తజిల్లూ-వల్లాహు-బికుల్లి-షైఇన్-తలీమ్.



ఆతని కిద్దఱు అక్క చెల్లెండ్రున్నచో ఆతఁడు వదలిన ఆస్తిలోమూఁడింట రెండు భాగములు వారిద్దఱికి చేరును. అన్నదమ్ములును అక్కచెల్లెండ్రునున్నచో ప్రతిమగవానికి, ఇద్దఱు ఆఁడువారల భాగము వచ్చును. మీకు దారి తప్పిపోకుండుటకై దేవుఁడు మీకు స్పష్టముగా దెలుపుచున్నాఁడు. దేవుఁడు సర్వము దెలిసినవాఁడు.